

రెండవ భద్రాద్రి మిర్యాలలో వైభవంగా జరగనున్న శ్రీరామ కళ్యాణం

2లో...

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్

సా॥ 06 : 53


సహర్

ఉ॥ 04 : 58




# నల్లగొండ వార్త





నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 29, మార్చి 2023 | 16 పేజీలు


# పన్నుల వసూళ్లకు కార్యదర్శుల పరుగులు




జిల్లాలో రూ. 11.53 కోట్లు వసూలు లక్ష్యం

ముగియవస్తున్న గడువు

వసూలు కావాల్సింది రూ. 2.13

2లో...

**నడిగూడెం, మార్చి 27 ప్రభాతవార్త**

గ్రామాల అభివృద్ధికి ఒకవైపు కేంద్ర ప్రభుత్వం మరో వైపు రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద నిధులు విడుదల చేస్తున్నాయి. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశ అభివృద్ధి సాధ్యపడుతుంది. దేశాభివృద్ధికి పల్లె సీమలు పట్టుగొమ్మలు. పంచాయితీరాజ్ భారత ఉపఖండం నుండి ఉద్భవించిన రాజకీయ వ్యవస్థ. ఈ వ్యవస్థ భారతదేశం, పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్‌లో కనుగొనబడింది. రాజ్ అనే పదానికి పాలన అని అర్థం. పంచాయితీ అంటే అసెంబ్లీ. జాతిపిత మహాత్మా గాంధీ భారత రాజకీయ వ్యవస్థకు పునాదిగా పంచాయితీరాజ్‌ను సమర్థించారు. గ్రామపంచాయితీలకు ప్రభుత్వం అధికారాలను కల్పిస్తూ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుంది.

# మూడు నెలలుగా రేషన్ బియ్యం పంపిణీలో కోత



2లో...

16383 కార్డుల...51,088 మంది

జనవరి నుండి పూర్తి స్థాయిలో అందని బియ్యం

రేషన్‌పైనే ఆధారపడిన కుటుంబాలకు ఇబ్బందులు

**చిట్యాల రూరల్, మార్చి 27 ప్రభాతవార్త**

తెల్లరేషన్ కార్డు కలిగిన పేద ప్రజలకు అందించాల్సిన రేషన్ బియ్యంలో గత మూడు నెలలుగా కోతపడుతూ పూర్తి స్థాయిలో అందడం లేదు. కేంద్ర ప్రభుత్వం నుండి విడుదలవుతున్న ఐదు కిలోల బియ్యాన్ని లబ్దిదారులకు పంపిణీ చేసి అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. దీంతో పూర్తి స్థాయి అవసరాలు తీరక రేషన్ బియ్యంపైనే ఆధారపడి ఎంతో మంది లబ్దిదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.

# గులాబీ జెండాతోనే ప్రజల్లో జీవితాల్లో వెలుగులు

2లో...



**ప్రభాతవార్త-నల్లగొండ:** గులాబీ జెండాతో తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి స్పష్టం చేశారు.

ఆరు ఏళ్లలో ఫ్లోరైడ్ విముక్తి

ఇంటింటికి మంచినీటి సరఫరా ఇక్కడే

రేపోమాపో విద్యుత్ చార్జీలు 20శాతం పెంచాలంటూ తాఖీదులు జారీ చేశారు

బిజెపికి బిఆర్ఎస్ ప్రత్యామ్నాయం

అందుకే ముఖ్యమంత్రి కేసీఆర్‌పై మోడీ దాడి

ముఖ్యమంత్రి కేసీఆర్‌ను బలహీనం చేస్తే తెలంగాణను బలహీనం చేసినట్లే

కేసీఆర్ జీవితం మూడున్నరకోట్ల తెలంగాణ ప్రజల జీవితాలతో ముడిపడింది

# రైతులు పాడిగేదెల ద్వారా ఆదాయం పెంచుకోవాలి

జిల్లా పశు వైద్య అధికారి శ్రీనివాసరావు



2వపేజీలో...

**మేళ్ళచెరువు మార్చి 28 ప్రభాతవార్త :** మండలంలోని రేవూరు గ్రామంలో మంగళవారం జువారీ సిమెంట్ వారి ఆధ్వర యంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరం ప్రారంభసభలో జిల్లా పశువైద్య అధికారి శ్రీనివాసరావు మాట్లాడారు.

# పన్నుల వసూళ్లకు కార్యదర్శుల పరుగులు

**మొదటిపేజి తరువాయి..**

అధికారాల వికేంద్రీకరణ గ్రామ స్థాయి నుండి దేశ స్థాయి వరకు చేయడంతో స్థానికంగా గ్రామపంచాయితీల ప్రాత, ప్రాముఖ్యత రోజు రోజుకు పెరుగుతుంది. ప్రభుత్వాలు కూడా గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నాయి. వివిధ పథకాల కింద నిధులను మంజూరు చేస్తూ అభివృద్ధికి బాటలు వేస్తున్నాయి. దీంతో గ్రామపంచాయితీలు కూడా స్థానికంగా ఆదాయ వనరులను సమకూర్చుకుని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నాయి. గ్రామపంచాయితీలు ఆదాయ వనరులను సమకూర్చుకునేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నాయి. పల్లె సీమల అభివృద్ధికి గ్రామాల్లో వసూలు చేసే పన్నులే ప్రధాన ఆదాయ వనరులు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న అభివృద్ధి పథకాల నిధులను వినియోగించుకుంటూ ఇళ్ల పన్నుల రూపంలో వచ్చే నిధులు కూడా ఆదాయ మార్గంగా భావించి వాటితో పనులు చేపడుతున్నారు. ఈ నెల 31లోపు 2022-23 ఆర్థిక స ంవత్సరానికి సంబంధించిన పన్నులు వసూలు చేయాల్సి ఉంది. జిల్లాలో 23 మండలాలు, 475 గ్రామపంచాయితీలు ఉన్నాయి. ఆయా గ్రామాల్లో ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటి పన్నులు రూ. 11,53,57,100 వసూలు కావాల్సి ఉంది. ఈ పన్నుల వసూలు లక్ష్యంలో భాగంగా మార్చి 27 వరకు 475 గ్రామాలలో రూ. 9,39,95,584 వసూలూ అయినట్లు జిల్లా పంచాయితీ అధికారులు తెలిపారు. రూ. 2,13,54,604 వసూలు కావాల్సి ఉంది. వసూళ్ల గడువు దగ్గర పడుతుండడంతో రానున్న 4-5 రోజుల్లో నూరు శాతం పన్నులు వసూలు చేయాలని జిల్లా పంచాయితీ అధికారులు, మండల పరిషత్ అధికారులు పంచాయితీ కార్యదర్శులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. దీంతో కార్యదర్శులు పన్నుల వసూళ్లకు కుసీ_ పడుతున్నారు. గడువు సమీపిస్తుండడంతో మండల స్థాయిలో అధికారులు పంచాయితీ కార్యదర్శులపై ఒత్తిడి తెస్తున్నారు. దీంతో కార్యదర్శులు పన్నుళ్ల వసూళ్లపై దృష్టిసారించి వేగవంతం చేశారు. పన్నుల వసూలు వారికి సవాలుగా మారింది. ఉదయాన్నే గ్రామాలకు చేరుకుని సిబ్బందితో కలిసి ఇళ్లకు వెళ్లి పన్నులు చెల్లించాలని కోరుతున్నారు. పన్నులు వసూలు చేసిన అనంతరం రశీదులు కూడా ఇస్తున్నారు. ప్రతి రోజు ఇంటి పన్నులు రావాల్సిన పన్నుల్లో 5 శాతం వసూలు చేయాలని జిల్లా అధికారులు ఆదేశించడంతో పంచాయితీ అధికారులు ఉరుకులు పరుగులు తీస్తున్నారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అధికారులు అనడంతో పంచాయితీ కార్యదర్శులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇదిలా ఉండగా పలు గ్రామాల్లో ప్రజాప్రతినిధులు పన్నుళ్ల వసూళ్లకు సక్రమంగా సహకరించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. రాజకీయ ఒత్తిడులు అధికమయ్యాయి. దీంతో పన్నుళ్ల వసూళ్లలో జాప్యం జరుగుతుంది. గ్రామాల్లో వసూలు చేసే పన్నుల్లో తాగు నీరు, పారిశుద్యం, సిబ్బంది వేతనాలు, వీధి దీపాల ఏర్పాటు తదితర పనుల నిర్వహణపై పన్నుల రూపంలో వచ్చిన నిధులను ఖర్చు చేస్తున్నారు. మిగిలిన పనులకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుండి వచ్చే నిధులతో పనులు చేపడుతున్నారు. గ్రామాల్లో ట్రాక్టర్లు, వాటర్ ట్యాంకులు, మల్టీపర్పస్ వర్కర్ల వేతనాలు, పల్లె ప్రగతి పనులకు ప్రభుత్వం మంజూరు చేసే నిధులు వెచ్చిస్తున్నారు. గ్రామాల్లో ఆదాయ వనరులు సమకూర్చుకుంటేనే అభివృద్ధి పనులకు ఖర్చు చేసే అవకాశం ఉంటుంది. లేని పక్షంలో ప్రజల నుండి విమర్శలు ఎదుర్కోక తప్పదు. ప్రధానంగా తాగు నీరు, వీధి దీపాల ఏర్పాటు, పారిశుద్య పనులు తప్పనిసరిగా గ్రామాల్లో నిర్వహించాలి. ఈ నేపథ్యంలో పన్నుల వసూళ్లు తప్పనిసరి కావడంతో జిల్లా అధికారులు గడువులోగా వసూలు చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ నెల 3లోపు నూరు శాతం పన్నులు వసూలు చేయిస్తామని అధికారులు పేర్కొంటున్నారు.

# మూడు నెలలుగా రేషన్ బియ్యం పంపిణీలో కోత

**మొదటిపేజి తరువాయి..**

చిట్యాల మండల వ్యాప్తంగా 18 గ్రామపంచాయితీలు, పురపాలక సంఘం పరిధిలో 30 చౌకధరల దుకాణాలు ఉన్నాయి. మొత్తం 16383 రేషన్ కార్డులు ఉన్నాయి. ఇందులో ఆహార భద్రతా కార్డులు 15,368, అంతో ్యదయ కార్డులు 1006, అన్నపూర్ణ కార్డులు 9 ఉన్నాయి. ఆయా కార్డుల వినియోగదారులు సుమారు 51,088 మంది లబ్ధి పొందుతున్నారు. కరోనా ముందు తెల్లరేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు ఒక్కో యూనిట్‌కు 6 కిలోల చొప్పున బియ్యం అందించేవారు. కరోనా నేపథ్యంలో ఉపాధి దెబ్బతిని ఇబ్బందులు పడుతున్న పేదలను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా తమ వంతు వాటా బియ్యాన్ని ఉచిత పంపిణీకి శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ప్రభుత్వ ంతో కలిసి తెల్లరేషన్ కార్డులో పేరు ఉన్న ప్రతి ఒక్కరికీ 10 కిలోల చొప్పున బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేశారు. నాటి నుండి ఈ రాయితీ బియ్యాన్ని పొడిగిస్తూ వస్తుంది. ఈ ఏడాది జనవరి 2023 నుండి డిసెంబర్ వరకు ఒక్కో యూనిట్‌కు 5 కిలోల వంతున ఉచితంగా బియ్యాన్ని అందజేస్తామని కేంద్ర ప్రభుత్వ ం ప్రకటించింది. కానీ మండలంలో ఈ ఏడాది జనవరి నుండి మూడు నెలలుగా కేవలం ఐదు కిలోల బియ్యాన్ని మాత్రమే లబ్దిదారులకు పంపిణీ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ వాటా కోత విధించడంతోనే ఈ పరిస్థితి నెలకొందని సమాచారం. సంబంధిత అధికారులు మాత్రం ఏమీ తెలియనట్లు మౌనం వహిస్తూ వచ్చిన సరుకులను పంపిణీ చేస్తున్నారు. పండుగల సమయంలో పూర్తి స్థాయిలో రేషన్ అందకపోవడంతో లబ్దిదారులు వచ్చిన వాటితోనే సరిపెట్టుకున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పూర్తి స్థాయిలో గతంలో మాదిరిగానే అందించాలని లబ్దిదారులు పలువురు కోరుతున్నారు. అలాగే నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలతో పేద ప్రజలు కొనుగోలు చేయలేని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్న నేపధ్యంలో ప్రభుత్వమే రాయితీపై వంటనూనె, పప్పులు, గోధుమ పిండి, చింతపండు తదితర వస్తువులు రేషన్ దుకాణాల ద్వారా అందించాలన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**10 కిలోల బియ్యం అందించాలి:**

**బుస్సు కిష్టమ్మ, లబ్దిదారులు, గుండ్రాంపల్లి**

రేషన్ బియ ్యం పూర్తి స్థాయిలో అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. ఎండా కాలం నేపథ్యంలో పనులు దొరకకపోవడం, నెలకు సరిపడా బియ్యం రాకపోవడంతో పూట గడవడం కష్టంగా ఉంది. అధికారులు వెంటనే స్పందించి గతంలో మాదిరిగానే 10 కిలోల బియ్యం అందించాలని కోరుతున్నాము.

**ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే పంపిణీ:**

**జక్కర్తి శ్రీనివాసులు, తహసీల్దార్ చిట్యాల**

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తున్నాం. గత ఏడాది డిసెంబర్ వరకు ఒక్కో యూనిట్‌కు 10 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేశాం. ఈ ఏడాది జనవరి నుండి 5 కిలోలే వస్తున్నాయి. మండలానికి వచ్చే కోటాను బట్టి లబ్దిదారులకు పంపిణీ ఉంటుంది.

## రెండవ భద్రాద్రి మిర్యాలలో వైభవంగా జరగనున్న శ్రీరామకళ్యాణం

**మొదటిపేజి తరువాయి..**

**కోరిన కోరికలు తీర్చే రాముడిగాప్రసిద్ధి**

**నూనతకల్, మార్చి 28, ప్రభాతవార్త:** రెండవ భద్రాద్రి పేరుగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం గురువారం అంగరంగ వైభవంగా జరిగే కళ్యాణానికి ముస్తాబవుతుంది. రెండవ భద్రాద్రిగా పేరు ప్రఖ్యాతలు పొందిన ఇక్కడి సీతారామచంద్రస్వామి ఆలయం మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో ఉన్నది. ఈ ఆలయం నిర్మాణం దాదాపు 4000 సంవత్సరాల పూర్వానికి చెందినదని అక్కడి పూర్వీకులు చెబుతుంటారు. ఇక్కడి నిర్మించిన ఈ ఆలయ నిర్మాణం నాటి కాకతీయుల కళానైపుణ్యానికి నిదర్శనం. రామాలయం ఇక్కడ వెలుబడటానికి కారణం శ్రీరాముడు సీత లక్ష్మణ సమేతంగా అరణ్యావాసమం చేయు సందర్భంలో భద్రాచలం వైపు ప్రయాణిస్తున్న సందర్భంలో మిర్యాల ప్రాంతానికి వచ్చి ఇక్కడ సేద తీరాడానికి సందర్భంగానే పలక రామచంద్రునిగా ఇక్కడ వెలిశాడని పురాణ గాథలు తెలుపుతున్నాయి. ఆ సమయం తర్వాతే ఇక్కడ ఆలయాన్ని నిర్మించారని ప్రతీతి. ఈ ఆలయ ముఖ ద్వారంపై నిర్మించిన గాలిగోపురం చాలా ప్రాముఖ్యతను కలిగి ఉన్నది. దాదాపుగా 80 అడుగుల ఎత్తు కలిగి ఉండి రామాయణ, మహాభారత, భాగవతం యుద్ధ గాథలను తెలియజేసే ప్రతిమలను కలిగి ఉండడం ఇక్కడి విశేషత, గాలి గోపురంపై గల ప్రతిమల చెక్కడాలను చూసినట్లయితే రామాయణ మహాభారత భాగవత కథలను చదివినట్లుగా భావించే మహాద్భుత చెక్కడాలు దర్శనమిస్తాయి. ఆలయ నిర్మానం జరిగినప్పటి నుంచి ప్రతి సంవత్సరం శ్రీరామనవమి రోజున ఇక్కడ శ్రీరామ కళ్యాణం జరిపించడం ఆనవాయితీగా వస్తున్నది. భద్రాచలంలో తలంబ్రాలు పడిన సమయంలోనే ఇక్కడ స్వామివారి కళ్యాణం జరిగి తలంబ్రాలు పడతాయని అందుకే రెండవ భద్రాద్రిగా వెలిసిందని నానుడి. ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా ఇక్కడ కళ్యాణం జరిపించడంతో పాటు ఐదు రోజులు జాతర నిర్వహిస్తారు. చివరి రోజు బండ్లు తిరిగే కార్యక్రమం నిర్వహిస్తారు. శ్రీరామకళ్యాణానికి, బండ్లు తిరిగే కార్యక్రమానికి చుట్టుపక్కల గల 6 జిల్లాల నుండి భక్తులు విచ్చేసి స్వామివారి దర్శనాన్ని చేసుకుంటారు. ఇక్కడ నిలయమైన శ్రీరామచంద్రుడు కోరిన కోరికలు తీర్చి భక్తుల హృదయాల్లో ఎనలేని సంతోషాన్ని నింపే దేవుడిగా, పలక రామచంద్రునిగా అవతరించినందున ఇక్కడ చిన్నపిల్లలకుక అక్షరాభ్యాసం చేయించడానికి ప్రసిద్ధి చెందినట్లు ఇక్కడ పురాణాలు తెలుపుతున్నాయి.

## రైతులు పాడిగేదెల ద్వారా ఆదాయం పెంచుకోవాలి

**మొదటిపేజి తరువాయి..**

రైతులంతా పాడిగేదెల పెంపకం పట్ల ప్రతే ్యక శ్రద్ధ చూపాలని, పాల ఉత్పత్తులను పెంచాలని, పాడిపరిశ్రమ ద్వారా ఆదాయం పెరుగుతుందని అన్నారు. పశువులకు కావలసిన వివిధ రకముల పశుగ్రాసములను తమ తమ భూములలోపెంచుకొని పశువులకు ఆహారంకు వినియోగించుట వలన పశువులు ఆరోగ్యంగా ఉంటాయన్నారు. గేదెలకు, ఆవులకు, ఎద్దులకు, దూడల కు, గొర్రెలకు, మేకలకు, ఉచితవైద్యమును, ఉచిత వ్యాక్సినేషన్‌ను, ఉచిత మందులను అందజేశారు. ఈ శిబిరం లో పరిశ్రమ అధికారులు పద్మసిల్‌పాటిల్, లుగేంద్రపిళ్లే, ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, సర్పంచ్ అన్నపూర్ణమ్మ, ఎంపిటిసి కొండలు, ఉపసర్పంచ్ చిన్న గిరి, పశువైద్యాధికారులు డాక్టర్ ఉషారాణి, డాక్టర్ మధుతోపాటు పెద్ద సంఖ్యలో రైతులు, పశువుల, గొర్రెల, మేకల పోషకులు పాల్గొన్నారు.

# గులాబీ జెండాతోనే ప్రజల్లో జీవితాల్లో వెలుగులు

**మొదటిపేజి తరువాయి..**

మునుగోడు నియోజకవర్గ పరిధిలో కేవం ఆరుఏండ్ల వ్యవధిలోనే ఫ్లోరోసిస్‌ను పారద్రోలింది అంటే అది గులాబీ జెండా శక్తి అని ఆయన పేర్కొన్నారు. రైతు బంధు, రైతు భీమా పథకాలు యావత్ భారత్‌దేశం మొత్తంలో ఒక్క తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయంటే అది గులాబీ జెండాకున్న పవర్ మాత్రమేనని ఆయన చెప్పారు. నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని మునుగోడు మండల కేంద్రంలో, నల్లగొండ శాసనసభ నియోజకవర్గ పరిధిలోని నల్లగొండ మండలం అప్పాజీపేట గ్రామంలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలకు మంత్రి జగదీష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మునుగోడు మండల కంద్రంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అధ్యక్షత వహించగా జడ్‌పి ఛైర్మన్ బండా నరేందర్ రెడ్డి, జడ్‌పిటిసి స్వరూప రవీందర్ ముదిరాజ్, ఎంపిపి స్వామియాదవ్, నాయకులు మునగాల నారాయణరావు, పల్లె రవికుమార్‌గౌడ్, వేనేపల్లి వెంకటేశ్వరరావు, దోకూరి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నల్లగొండ మండలం అప్పాజీపేట గ్రామంలో జరిగిన సమ్మేళనానికి స్థానిక శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి అధ్యక్షత వహించగా టిఎస్‌ఈడబ్ల్యుఐడిసి ఛైర్మయన్ రావుల శ్రీధర్ రెడ్డి, మైనార్టీ నాయకులు నిరంజన్ వలీ, కటికం సత్తయ్యగౌడ్, చీర పంకజ్ యాదవ్ తదితరులు పాలొ ్గన్నారు. ఈసందర్భంగా ఆయా మండల కేంద్రాలలో జరిగిన సభలలో మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథతో ఇంటింటికి మంచినీరు అందించే పథకం సైతం గులాబీ జెండా ఎగురుగుతున్న తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఉందన్నారు. చీకట్లను పారద్రోలి 24గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా జరుగుతుంది కూడా ఒక్క తెలంగాణలోనేనని ఆయన చెప్పారు. పేదింటి ఆడపిల్లలను అక్కున చేర్చుకోవడమే కాకుండా వారి పెళ్లిల్లకు ముఖ్యమంత్రి కెసిఆర్ కానుకగా అందించే కళ్యాణలక్ష్మీ, షాధిముబారక్ పథఖాల అమలు గులాబీజెండా ఉగురుతున్న తెలంగాణ రాష్ట్రంలోనున్నదని ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 2014కు ముందు 75 ఏండ్లుగా మోసిన జెండాలు ఈపథకాలు ఎందుకు ఇవ్వలేకపోయాయని ఇప్పుడు ఎలా ఇస్తున్నారని జరిగిన మార్పును కూలంకశంగా అధ్యయనం చేయాలని ఆయన కోరారు. జరిగిన మార్పు అల్లా 2014కు పూర్వము కెసిఆర్ లేకపోవడం గులాబీ జెండా అధికారంలోకి రాకపోవడం మాత్రమేనన్నారు. అంతెందుకు బిజెపి, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో ఇప్పటికీ ఈ తరహా పథకాలు ఊసేలేదన్నారు. దాంతో కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాలలో ప్రజలకు చర్చకు తెరలేపడంతో కమలనాధులలో వణుకు మొదలైందని ఆయన చెప్పారు. హస్తినపీఠం కదులుతుందన్నా భయం మోడీని వెంటాడుతుందన్నారు. అందుకే తెలంగాణను మళ్లీ చీకట్లోకి నెట్టే కుట్రలకు బిజెపి తెరలేపిందని ఆయన ఆరోపించారు. తెలంగాణకు కేంద్రం నుంచి రావాల్సిన 30వేల కోట్లు మంజూరు కాకుండా అడ్డుతగులుతున్నారని ఆయన మండిపడ్డారు. రేపో మాపో ఉదయం 5గం.ల నుంచి 10గం.ల వరకు, సాయంత్రం 6గం.ల నుంచి రాత్రి 10గం.ల వరకు విద్యుత్‌ని వినియోగించే వినియోగదారులపై 30శాతం చార్జీలు పెంచాలి అంటూ మోడీ సర్కార్ రాష్టానికి తాఖీదులు పంపిందన్నారు. అంతేకాకుండా మోటార్లకు మీటర్లు పెట్టాలి అంటూ రాష్ట్రప్రభుత్వం మెడమీద కత్తిపెట్టి మరీ ఒత్తిడి తెస్తున్నారని ఆయన విరుచుకుపడ్డారు. కాంగ్రెస్, బిజెపిలు అబద్దాలను నిజంలా నమ్మించేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. అవే అబద్ధాలతో ఆరెండు పార్టీల నేతలు ఊరేగుతున్నారని మంత్రి జగదీష్‌రెడ్డి విమర్శించారు. మహారాష్ట్రలో జరిగిన బిఆర్ఎస్ సభలో ముఖ్యమంత్రి కెసిఆర్‌కు అక్కడి ప్రజలు నీరాజనం పలికారన్నారు. దేశ రాజకీయాల్లో కాంగ్రెస్ సుప్తచేతనావస్థితికి చేరుకుందన్నారు. బిజెపికి ప్రత్యామ్నాయం ఉందీ అంటే అది బిఆర్ఎస్ మాత్రమేనని ఆయన తేల్చిచెప్పారు. అందుకే ముఖ్యమంత్రి కెసిఆర్‌పై బిజెపి దాడి మొదలు పెట్టిందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌ను బలహీనం చేసే కుట్రలకు ప్రణాళికలు రూపొందించారన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌ను బలహీన పరిస్తే తెలంగాణ సమాజాన్ని బలహీనపరిచినట్లు అవుతుందన్న వాస్తవాన్ని తెలంగాణ సమాజం గుర్తించాలన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ జీవితం మూడున్నరకోట్ల తెలంగాణ ప్రజల జీవితంతో మమేకం అయి ఉందన న్న వాస్తవాన్ని బిజెపి జీర్ణించుకోలేక పోతుందన్నారు.



# ఆయిల్‌ఫాంపై రైతులు దృష్టి సారించాలి

మోత్కూరు, ప్రభాతవార్త ::

తెలంగాణ రైతులు ఆయిల్‌ఫాంపై దృష్టి సారించి ఆయిల్‌ఫాంలో మెలకువలు కలిగి అదిక దిగుబడులను పొందాలని తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. మోత్కూరు మండలం జటంగి బావి గ్రామరైతు మంజుల భాస్కర్ వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్‌ఫాం సాగు మొక్కలను మంగళవారం నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రైతులకు అవగాహన కల్పిస్తూ ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ .. ముందు ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్ర వ్యాప్తంగా ఆయిల్‌ఫాం సాగు విస్తరణకు నిర్ణయం తీసుకున్నాక ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలతో పాటు నూతనంగా గద్వాల,, నారాయణ రావుపేట, సిద్ధిపేట, జనగాం, మహబూబాబాద్,



యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఆయిల్‌పాం సాగు చేయడం జరుగుతుందని, ఇందుకోసం మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో పెద్ద ఎత్తున నర్సరీ తోటను ఏర్పాటు చేశామని అన్నారు. ఆయిల్‌ఫాం సాగుపై ఆసక్తి ఉన్న రైతులు నర్సరీ ఫాంలో లభించే మొక్కలను తీసుకుని మీ వ్యవసాయ క్షేత్రాలలో నాటుకోవాలని, అందుకు తెలంగాణ ప్రభుత్వం సబ్సిడీపై మొక్కలను అందిస్తున్నామని ఆయన తెలిపారు. పండించిన పంటను మార్కెట్‌కు తీసుకువచ్చే టప్పుడు రవాణా ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని రైతులు గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు కొండా సోంమల్లు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, కాటిమట్ల సర్పంచ్ దండె బోయిన మల్లేషం, లెంకల వేణు, యాదయ్య, వ్యవసాయ అధికారి ఏ.వో.స్వప్న, ఆర్కిటెక్ ఆఫీసర్ నసీమ, ఆయిల్‌ఫెడ్ జిల్లా అధికారి ప్రవీణ్, ఫీల్డ్ ఆఫీసర్ మమత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని, విద్యార్థులు జీవితాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

మోత్కూరు, ప్రభాతవార్త ::

విద్యార్థిని, విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ.అంజయ్య ఆకాంక్షించారు. ఉన్నత పాఠశాలలో మంగళవారం 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు, పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ .. చదువుకునే రోజులలో అందరితో అన్యూన్యంగా మెదలుకుని బాగా చదువుకుని ఉన్నతంగా రాణించాలని వారు ఆకాంక్షించారు. 9వ తరగతి విద్యార్థిని, విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఎంసీ చైర్మన్ జంగా పద్మనాగరాజు, ఉపాధ్యాయులు ఈ.రాంప్రసాద్, టీ.దుర్గాప్రసాద్, ఎం. రామిరెడ్డి, టీ.సుదీర్‌కుమార్, డీ.వెంకటయ్య, జీ.వెంకటేశ్వర్లు, జీ.మంజుల, జే.ప్రవీణ్‌కుమార్, బీ.లలితకుమారి, వీ.కవిత, ఎం.లత,



టి.అచ్చిరెడ్డి, టీ.సైదులు, జీ.వెంకన్న, ఎం.డీ.నిజాం, ఏ.వెంకటాచారి, వై.కవిత, డీ.నర్సయ్య, కానుగు రేవతి, శ్రావణి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పంటలపై రైతులకు అవగాహన సదస్సు

మోత్కూరు, ప్రభాతవార్త ::



రైతులు భూసార పరీక్షలు నిర్వహించి నేల సామర్థ్యంకు అనువైన పంటలను పండించాలని వరి శాస్త్రవేత్త డా.భజేంద్ర, డా.ముత్తరమన్ అన్నారు. మంగళవారం ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకుని మోత్కూరు మండలం దత్తప్పగూడెంలో ఏర్పాటు చేసిన రైతు సదస్సులో వారు మాట్లాడుతూ .. నీటి ప్రాముఖ్యతపై భవిష్యత్తు తరాలకు నీటి వినియోగం గురించి నీటి కాలుష్యతను తదితర అంశాలపై అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆర్ధిక సహకారంతో సిరి స్వచ్ఛంద సంస్థ వారు కో.ఆర్డినేటర్ చేస్తూ మచ్చగిరి రైతు సంఘం పాలడుగు వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి ఏవో స్వప్న, సంఘం సీఈవో నర్సింహాచారి, ఏఈవో సైదులు, గ్రామసర్పంచ్ వెలుగు శోభ, ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణాచారి, సంఘ డైరెక్టర్‌లు మాధవి, మచ్చగిరి, యాదగిరి, మరియు రైతులు, వెంకటొండ్డి, మల్లికార్జున్, మహేష్, ఉపేష్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు పెట్టాలని మహిళల వినతి

తుర్కపల్లి ప్రభాతవార్త:



పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెట్టాలని తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన మహిళలు పోస్ట్ కార్డుల ద్వారా ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో మహిళలు పోస్ట్ కార్డులపై సంతకాలు సేకరించి పోస్ట్ బాక్స్‌లో వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలని ప్రధాని పోస్ట్ కార్డుల ద్వారా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, ఎంపీటీసీలు బోరెడ్డి వనజ హనుమంతరెడ్డి, పలుగుల నవీన్‌కుమార్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కొంద్ర ముత్యాలు, సర్పంచ్ నాంసాన్ సత్యనారాయణ, పిఎసిఎస్ డైరెక్టర్లు, బిఆర్ఎస్ సెక్రటరీ జనరల్ సాగర్ల పరమేష్‌యాదవ్, మండల అధికార ప్రతినిధి తలారి శ్రీనివాస్, మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీపీయం జనచైతన్య యాత్రకు బయలుదేరినమోత్కూరు మండల నాయకులు

మోత్కూరు, ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సీపీయం కేంద్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్ర కమిటీ చేపట్టిన జన చైతన్య యాత్ర మంగళవారం ఆలేరు నుండి భువనగిరి వరకు కొనసాగింది. ఈ యాత్రకు మోత్కూరు మండల కమిటీ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. సీపీయం జనచైతన్య యాత్రలో మోత్కూరు మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, మామిడి కృష్ణ, పాణుగున రమేష్, కొంపల్లి ముత్తమ్మ, వెండి యాదగిరి, పిట్టల చంద్రయ్య, పైళ్ళ రామ్‌రెడ్డి, పాటి శ్రీనివాసరెడ్డి, కొంపల్లి గంగయ్య, చింత సోమరాజు, సైతులు, తదితరులు పాల్గొన్నారు.



# పొట్టేళ్ళపై వీధి కుక్కల దాడి

**-5 పొట్టేళ్ళ మృతి**

**-మరో 5 పొట్టేళ్ళకు తీవ్రగాయాలు**

మోత్కూరు, ప్రభాతవార్త ::



మోత్కూరు మండలం దాచారం గ్రామంలో జాల అశోక్, అండెం చిన్నపిచ్చిరెడ్డిలకు చెందిన 10 గొర్రె పొట్టేళ్ళపై సోమవారం రాత్రి వీధి కుక్కలు దాడి చేయడంతో 5 గొర్రెపొట్టేళ్ళు అక్కడిక్కడే మృతిచెందాయి. మరో ఐదు గొర్రెపొట్టేళ్ళకు తీవ్ర గాయాలు అయ్యాయి. కుక్కల బెడద రోజురోజుకు పెరుగుతుండడంతో గొర్రెల పెంపకం దారులు, వృద్ధులు, చిన్న పిల్లలు, ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయభ్రాంతులకు గురవుతున్నారు. తక్షణమే కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని బాధితులు, గ్రామప్రజలు కోరారు.

# జనచైతన్య యాత్రకు తరలిన నేతలు

గుండాల ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటికరణ, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సిపిఎం కేంద్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర కమిటీ చేపట్టిన జనచైతన్య యాత్ర మంగళవారం ఆలేరు నుండి భువనగిరి వరకు కొనసాగింది. ఈ యాత్రకు గుండాల మండల కమిటీ ఆధ్వర్యంలో గుండాల నుండి బైక్ ర్యాలీతో వెళ్లి ఆలేరు జీడికల్లు క్రాస్ రోడ్ వద్ద యాత్ర బృందం నాయకులకు స్వాగతం పలికారు. సిపిఎం జనచైతన్య యాత్రలో గుండాల మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్ అంజయ్య, ఉండి ఖలీల్, బాలయ్య, బిక్షం, సోమయ్య, సైదులు, యాకన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



మండలంలోని కూరెళ్ళలో సీఎం సహాయ నిధి చెక్కులు రూ.60వేలు, రూ.57,500లు లబ్ధిదారులకు గ్రామసర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్య యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు బీసు చంద్రగౌడ్, రైతు బంధు కో.ఆర్డినేటర్ యాసా ఇంద్రారెడ్డి, జిల్లా డైరెక్టర్ గోరె భిక్షపతి, మహిళా విభాగం అధ్యక్షురాలు సూలిపురం అరుణ, ఎరుకల స్వామి, అశోక్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# పడాల శ్రీనివాస్ సహకారంతో బెంచీల బహూకరణ

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంలో బిజెపి రాష్ట్ర నాయకుడు, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పడాల శ్రీనివాస్ సహకారంతో బెంచీలను మంగళ వారం బహుకరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కొండ లక్ష్మీనారాయణ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్, జిల్లా యూత్ నాయకులు కోట విజయ్, బోయిని సంతోష్, గోగికారు శ్రీను, వగ్గు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# పోషకాలను వినియోగించుకోవాలి

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 28:**
స్థానికంగా దొరికే పోషకాలను వినియోగించుకునే విధంగా అంగన్‌వాడీ టీచర్లు అవగాహన కల్పించాలని అనుముల మండల ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం, హాలియా మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, డీడబ్ల్యువో సుభద్రలు తెలిపారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు అనుముల పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లకు పోషణ పక్వాడా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా స్థానికంగా దొరకిప జొన్నలు, రాగులు, సజ్జలు, నువ్వులు, చిరుధాన్యాలు గురించి, అవి తీసుకోవడం వల్ల ఫైబర్ ఐరన్ ఎక్కువగా ఉంటుందని ఎలాంటి రక్తహీనతకు



గురికాకుండా ఉంటారని తెలియజేశారు. చిరుధన్యాలు, పండ్లు, కూరగాయాలు, అకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని, దీని వల్ల ఎలాంటి అనారోగ్యగనికి గురికాకుండా ఉంటారని తెలిపారు. ప్రతి ఒక్కరూ కిచెన్ గార్డెన్ పెట్టుకొని అకుకూరలు, కూరగాయలు, ఔషద మొక్కలు పెరటితోటలో పెంచుకోవాలని మందు లేకుండా పండించుకొని తినడం వల్ల అరోగ్యంగా ఉంటారని, అలాగే పరిశుభ్రమైన తాగునీరు, హ్యాండ్ వాస్ గురించి తల్లులకు తెలియజేయాలని అంగన్‌వాడీ టీర్లకు తెలియజేశారు. అనంతరంవెల్ బేబీ షో నిర్వహించి కుషాంత్, హర్షిత్‌లకు ప్రశంసా పత్రాలను, గిఫ్ట్ బాక్సులను అందజేసి తల్లులు, పిల్లలతో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సీడీపీవో గంధం పద్మావతి, ఏసీడీపీవో సువర్ణ, సూపర్‌వైజర్ రమాదేవి, వెంకటాయమ్మ, నాగమణి, సైదాబేగం, కమలాబాయి,యాదమ్మ, గౌసియాబేగం, రాజేశ్వరీ, విజయలక్ష్మి, బీసీ పవన్, ఏడబ్ల్యుటీఎస్‌లు తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రప్రసాద్‌ను సన్మానించిన ఫర్టిలైజర్ అసోసియేషన్



**హాలియా, ప్రభాతవార్త, మార్చి 28:**
తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మిర్యాలగూడ ప్రముఖ వ్యాపారవేత్త వింజం రాజేంద్రప్రసాద్‌ను హాలియా ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్వర్యంలో మంగళవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా అయనకు పుష్పగుచ్ఛం అందజేసి, అభినందదలు తెలిపారు. అనంతరం వింజం రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఫర్టిలైజర్ అసోసియేషఖ్ ఎదుర్కొంటున్న సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అసోసియేసణ్ అధ్యక్షులు బచ్చు వెంకన్న, ప్రధాన కార్యదర్శి వద్దిరెడ్డి వెంకట్‌రెడ్డి, కోశాధికారి సోమ సైదయ్య, మున్సిపాలిటీ ఫర్టిలైజర్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బట్టీ విధానానికి స్వస్తి పలకాలి



**మునగాల, మార్చి 28 ప్రభాతవార్త**
విద్యార్థులు బట్టీ విధానానికి స్వస్తి పలికి ప్రణాళికతో చదవాలని మానసిక వైద్య నిపుణులు స్రవంతి అన్నారు. మండల కేంద్రంలోని కెజిబివిలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థులు పరీక్షలు సమీపిస్తున్నాయని ఆందోళన చెందకుండా ప్రణాళికాబద్దంగా చదువుతూ మంచి మార్కులు పొందాలన్నారు. ప్రధానంగా విద్యార్థులకు నిద్ర కూడా అంతే అవసరమని, మానసిక ఆందోళనకు గురి కావద్దన్నారు. ఉపాధ్యాయులు భోదించే అంశాలను సమ గ్రంగా అవగతం చేసుకోవాలన్నారు. తద్వారా విద్యార్థులు మరింత శ్రమించకుండా ఆలోచనా విధానంలో మార్పు తెచ్చుకుంటూ ఎక్కువ మార్కులు సాధించే విధంగా ఆలోచనా విధానంలో మార్పులు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాధమిక వైద్యశాల డాక్టర్ రవీందర్, పాఠశాల ప్రత్యేక అధికారి సునీత, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు సునీత, జ్యోతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం



**నడిగూడెం, మార్చి 28 ప్రభాతవార్త**
ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. మండల కేంద్రమైన నడిగూడెంలో ఏర్పాటు చేసిన పోషణ అభియాన్ కార్యక్రమంలో మంగళవారం ఆమె పాల్గొని మాట్లాడారు. గర్బిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. తల్లిబిడ్డ ఆరోగ్యం ఉండాలంటే పౌష్టికాహారం అవసరమన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారాన్ని అందజేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. చిరుధాన్యాల వంటకాలు తీసుకుంటే వాటిల్లో ఖనిజ లవణాలు సమపాళ్లలో అందుతాయన్నారు. గర్బిణీల్లో రక్తహీనత ఏర్పడకుండా ప్రతి రోజు ఆకుకూరలు, గ్రుడ్లు ఆహారంలో తీసుకోవాలన్నారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా మహిళలకు ఎంతో ప్రయోజనం జరుగుతుందన్నారు. వివిధ రకాల వంటకాలను చిన్నారులకు పౌష్టికాహారంగా అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపిడివో యర్రయ్య, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, ఉపసర్పంచ్ నసీమా, ఏపీవో రామలక్ష్మి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రజిని, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం నాయకుల సంతాపం



**నడిగూడెం, మార్చి 28 ప్రభాతవార్త**
మండలంలోని వల్లాపురం గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకులు షేక్ మల్సూర్ సాహెబ్ మృతి పట్ల ఆ పార్టీ నాయకులు సంతాపం ప్రకటించారు. మంగళవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పారు. ఆయన మృతి పార్టీకి తీరనిలోటన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఖాజాభీ, మదార్‌సాహెబ్, సైదా, సయ్యద్ హుస్సేన్, అనీఫ్, ఖాసింసాహెబ్, జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో లక్ష్య విద్యార్థుల ప్రతిభ



**హాలియా, ప్రభాతవార్త, మార్చి 28:**
అల్ ఇండియా మ్యాథ్స్ అండ్ సైన్స్ (ఏఐఎమ్ఎస్) ఫిబ్రవరిలో నిర్వహించిన ఏటీఎస్ఈ జాతీయ స్థాయి మ్యాథ్స్ ఒలంపియాడ్ ఫలితాల్లో హాలియాలోని లక్ష్య పాఠశాలకు చెందిన ఎన్.జశ్వంత్ 10వ తరగతి రీజనల్2వ ర్యాంకు, వి.నిత్యారెడ్డి 6వ తగతి జోనల్ 2వ ర్యాంకు, అర్.రాంచరణ్ 9వ తరగతి జోనల్ 3వ ర్యాంకులు సాధించారు. ఈసంద్భంగా మంగళవారం పాఠశాల యజమాన్యం మాట్లాడుతూ జాతీయ స్థాయిలో జరిగే ప్రతిష్మాకమైన ఈమ్యాథ్స్ ఓలంపియాడ్‌లో పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు రీజనరల్ , జోనల్ స్థాఇలో ఉత్తమ ర్యాంకులు సాధించడం పట్ల హర్సం వ్యక్తం చేస్తూ విద్యార్థులను, తల్లి తండ్రులను పాఠశాల చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, డైరెక్టర్లు నర్వనేని సతీష్, నాగెండ్ల విజయభాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అనుముల శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు.

## చదువుతోనే అన్ని సాధించగలుగుతాం



**హాలియా, ప్రభాతవార్త, మార్చి 28:**
చదువుతోనే అన్ని సాధించగలుగుతామని ఎన్‌సీఎమ్ పౌండేషన్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, డీఈఈ అంజనేయులు అన్నారు. మంగళవారం హాలియాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు కేసీయూత్ అధ్వర్యంలో ఎన్‌సీఎమ్ పౌండేషన్ సమాకారంతో పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి పరీక్షలు బాగా రాసి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. అదే విధంగా విద్యార్థులు 10కి 10 పాయింట్లు సాధించిన వారికి 10వేల రూపాయల అర్థిక సహాయం అందజేస్తానని డీఈ అంజనేయులు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి, కేసీయూత్ సభ్యులు సాయి, శివ, రాజేష్, మణికంఠ, పవన్, కొండలు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి అకర్షితులై పార్టీలోకి వలసలు



**హాలియా, ప్రభాతవార్త. మార్చి 28:**
బీఅర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు అకర్షితులై పార్టీలోకి చేరుతున్నారని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మంగళవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అనుముల మండలం పులిమామిడి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీని వీడి బీఅర్ఎస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఅర్ సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో నడ్డి నాగయ్య, కలకుంట్ల నాగరాజు, కలకుంట్ల శ్రీను, వాళ్లబాయి వెంకన్న, చెరుకుపల్లి మల్లేష్, కలకుంట్ల ఉమ, కలకుంట్ల జగదీశ్వర్, కలకుంట్ల శివనాగేంద్రమ్మ, చాకోలం నాగమ్మ, నడ్డి సత్తయ్య తదితరులు చేరగా కార్యక్రమంలో మండల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, సర్పంచ్ మాలే ధర్మారెడ్డి, బూరుగు వెంకటేశ్వర్లు, చెరుకుపల్లి శేఖర్ పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామి దేవాలయంలో అన్నదానం

**కోదాడ టౌన్, మార్చి 28 ప్రభాతవార్త**
పట్టణంలోని వీరబ్రహ్మేంద్రసా ్వమి దేవాలంలో ఇటీవల ప్రతిష్టించిన అభయాంజనేయసా ్వమి ఆలయంలో మంగళవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పంచామృతాభిషేకాలు, ఆకు పూజ, పుష్పాలంకరణ వంటి పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు, దాతలు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, కార్యదర్శి కోట తిరపయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, దాతలు అర్వపల్లి రంగారావు, భద్రమ్మల జ్ఞాపకార్థం కుమారుడు మనీ నాగేందర్, శ్రీదేవి, రాగమాలిక, కుక్కడపు ప్రకాశం, గౌరీకుమారి, ప్రవీణ్‌కుమార్, శిరీష, చుందూరు



నాగమల్లేశ్వరరావు, సుజాత, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ, ఓరుగంటి కృష్ణమూర్తి, వీరేపల్లి రామారావు, పెద్ది శేషు తదితరులు పాల్గొన్నారు.

## తండాల్లో పటేల్‌కు ఘనస్వాగతం



**పెన్‌పహాడ్, మార్చి 28, ప్రభాతవార్త:**
మండలంలో గత పదిరోజులుగా కొనసాగుతున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి హాత్ సే హాత్ జోడో మహాపాదయాత్ర మండలంలోని తండలైన చిన్నగారకుంట, పెద్దగారకుంట, యల్లప్పకుంట, సీతమ్మ తండా, జల్మాలకుంట, న్యూ బంజారహిల్స్ మీదుగా మంగళవారం నిర్వహించగా తండాల్లోని గిరిజనులు పటేల్‌కు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు దాటినా ఎలాంటి జరగలేదని వారికిచ్చిన హామీలను ముఖ్యమంత్రి కేసీఆర్ తుంగలో తొక్కరని పేర్కొన్నారు. అనంతరం ఎల్లప్ప కుంట తండాకు చెందిన 6వ వార్డు నెంబర్ సైదులు శారద, మాజీ సర్పంచ్ అనసూర్య బాబు పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బచ్చుపల్లి నాగేశ్వర్‌రావు, బెల్లంకొండ శ్రీరాములు, కుందూరు వెంకటరెడ్డి, యాట ఉపేందర్, కామళ్ల లింగయ్య, దాసరి మట్టయ్య, స్వామినాయుడు, నామా ప్రవీణ్, వలదాస్ దేవేందర్, ఫరూక్, సంజయ్, దర్మా, శ్రీరామ్, దారావత్ శ్రీను, దరావత్ బీమా, కమలమ్మ, సక్రి బలరాం, ఖండే గోవింద్, జగన్, సైదులు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో పలువురు చేరికలు

**అర్వపల్లి, మార్చి 28, ప్రభాతవార్త:**



బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్దిని చూసి ఆకర్షితులై జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన వివిధ పార్టీల పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మొరిశెట్టి ఉపేందర్ వివిధ పార్టీలకు చెందిన సురు రమేష్, సిగ నవీన్, రాంబాబులతో పాటు పలువురికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కుంబం ఉషారాణి నాగరాజు, వార్డు సభ్యులు యాగనందం, రామ్మూర్తి, గ్రామశాఖ అద్యక్షులు పున్న హరిప్రసాద్, నాయకులు కోటమర్తి మల్లయ్య, నిమ్మల యాదయ్య, కుంబం నాగరాజు, ముఖ్యనాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంధత్వ రహిత తెలంగాణ నిర్మాణమే లక్ష్యం



**అర్వపల్లి, మార్చి 28, ప్రభాతవార్త:**
అంధత్వ రహిత తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్యయాదవ్ జెడ్‌పీటీసీ దావుల వీరప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని లోయపల్లి గ్రామంలో మంగళవారం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాదరి శాంతమ్మ భద్రయ్య, గ్రామశాఖ అద్యక్షులు గాదరి వెంకన్న, బీఆర్ఎస్ మండల నాయకులు వల్లపు గంగయ్య, ఉపసర్పంచ్ ఉల్లెందుల వీరస్వామి, పంచాయితీ కార్యదర్శి భద్రమ్మ, కంటి వెలుగు డాక్టర్ మణిరత్నం, సీహెచ్‌ఓ చరణ్‌నాయయక్, ఆప్తో మెట్రీషియన్ అంత్యూరి వేణు, హెల్త్ అసిస్టెంట్ వీరయ్య, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు గర్భిణీలు వ్యక్తిగత ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



**తుంగతుర్తి, మార్చి 28, ప్రభాతవార్త:**
మహిళలు గర్భిణీలు స్త్రీలు కిశోర బాలికలు వ్యక్తిగత ఆరోగ్య పై శ్రద్ధ వహించాలని ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయం నందు పోషన్ పక్వాడ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. రక్తహీనతతో బాదపడేవారు సరైన పోషక పదార్థాలు తీసుకోవాలని రోజు గుడ్డు, పాలు ఆకుకూరలు సమృద్ధిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ భీమ్‌సింగ్, యంఆర్ఓ డి.రామ్‌ప్రసాద్, సూపర్ వైజర్ ప్రమీల, సీసీ ఇద్దయ్య, యాదగిరి, గ్రామసంఘం అధ్యక్షురాలు, వీఓఏలు అంగన్వాడీ టీచర్లు సంఘ సభ్యులు గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ ఎడమ కాలువపై ధాన్యం లోడ్ ఫల్టీ



**పెన్‌పహాడ్, మార్చి 28, ప్రభాతవార్త:**
ఆరుకాలం శ్రమించి పండించి పంటను మరి కొద్ది సేపట్లో అమ్ముకుందామనుకున్న ఆ కర్షకుడికి అనుకోని ప్రమాదం వెంటాడింది. అనాజీపురం గ్రామానికి చెందిన వెంకన్న అనే రైతు తన పొలం పంటను కొనుకుని మిర్యాలగూడ మార్కెట్‌కు వెళుతుండగా 12 పుట్ల లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్ పెన్‌పహాడ్ మండలం దోసఫహాడ్ వద్ద సాగర్ ఎడమ కాలువపై పల్టీ కొట్టింది. దీంతోఓ ట్రాలీలో ఉన్న దాన్యం కాలువలో పడిపోయాయి. దిక్కు తోచని స్థితిలో ఉన్న వెంకన్న ఏమి చేయాలో తెలియక అనాజీపురం సర్పంచ్ చెన్ను శ్రీనివాస్‌రెడ్డికి సమాచారం అందించగా వెంటనే స్పందించిన సర్పంచ్ గ్రామానికి చెందిన యువకులను వెంటనే తీసుకుని నిమిషాల్లోనే ఉటహుటిన ఘటనా ప్రదేశానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. తాళ్లసహాయంతో కాలువ లోకి దిగి నాలుగు పుట్ల ధాన్యాన్ని బయటకు తీశారు. అప్పటికే నీటిలో 60 బస్తాల ధాన్యం నీటి పాలవగా, సర్పంచ్ సమయ స్పూర్తితో 40 బస్తాల దాన్యం రైతుకు దక్కిందని బాదితుడు వెంకన్న వాపోయారు. సమాచారం అందించిన వెంటనే సమయానికి వచ్చిన సర్పంచ్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

## తుంగతుర్తి బార్ అసోసియేషన్ ఎన్నిక

**తుంగతుర్తి, మార్చి 28, ప్రభాతవార్త:**



తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులుగా జిల్లా కుమారస్వామి, తాళ్లపల్లి సత్యనారాయణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని జూనియర్ సివిల్‌కోర్టు ఆవరణంలో బార్ కౌన్సిల్ ఆదేశానుసారం ఎన్నిక నిర్వహించి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జిల్లా కుమారస్వామి, జనరల్ సెక్రెటరీగా తాళ్లపెల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా రమావత్ పూల్‌సింగ్, కోశాదికారిగా బానోత్ సతీష్, గ్రంథాయల కార్యదర్శిగా బానోత్ ప్రతాప్ సభ్యులుగా బాలకృష్ణ, నాగరాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ నేడు న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు కారింగుల వెంకటేశ్వర్లు, కుంబం రణదీర్, జీలకర చంద్రమౌళి, మల్లెపాక రవీందర్‌లు పాల్గొన్నారు.

## కనుకు యల్లమ్మకు నివాళులు

**అర్వపల్లి, మార్చి 28, ప్రభాతవార్త:**
అర్వపల్లి గ్రామానికి చెందిన ఎంపీటీసీ కనుకు పద్మ శ్రీనివాస్ తల్లి కనుకు యల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్ యల్లమ్మ పార్ధీవ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైరబోయిన రామలింగయ్య, కోటమర్తి మల్లయ్య, నర్సింగ్ సందీప్, కుంబం మహేస్, తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**నూతనకల్, మార్చి 28, ప్రభాతవార్త:**
మండల పరిదిలోని తాళ్ల సింగారం గ్రామానికి చెందిన ముషం భగవాన్ అనారోగ్యంతో మరణించగా తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం మంగళవారం వారి కుటుంబాన్ని పరామర్శించి సర్పంచ్ చూడి లింగారెడ్డి 50 కేజీల బియ్యం పన్నాల సైదిరెడ్డి ఐదువేల రూపాయలు బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు తాడూరి సైదులు 25 కేజీల బియ్యంను కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తండు మహేస్‌గౌడ్, చౌగాని యాదగిరి, లింగయ్య, శ్రీహరి పాల్గొన్నారు.

## చలివేంద్ర కేంద్రాలను ప్రారంభించిన పెరుమాళ్ల



**సూర్యాపేట, మార్చి 28, ప్రభాతవార్త:**
పట్టణంలోని 25వ వార్డు ముత్యాలమ్మ గుడి సమీపంలో మంగళవారం పురపాలక సంఘం ఏర్పాటు చేసిన చలివేంద్ర కేంద్రాన్ని సూర్యాపేట మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్‌తో పాటు స్థానిక కౌన్సిలర్ ఆకుల కవిత లవకుశ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు దాహాన్ని తీర్చుటకు ఎనిమిది చౌరస్తాలలో సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి వర్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆదేశానుసారం చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఇబ్బంది పడకుండా తమ యొక్క దాహాన్ని తీర్చుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిందిగా ఆశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆకుల లవకుఖ, జానకిరాములు, పిడమర్తి మదు, ఎర్ర వెంకన్న, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బస్తీ దావఖానను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సూర్యాపేట, మార్చి 28, ప్రభాతవార్త:**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళ ఆరోగ్య కార్యక్రమం జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం సూర్యాపేట పట్టణంలోని కుడ కుడ రోడ్డులో గల బస్తీ దావకానను సందర్శించి మహిళలకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. ప్రతి మంగళవారం జిల్లాలో ఉన్న నిర్దేశించిన బస్తీ దావఖాన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మహిళలు తమ ఆరోగ్య సమస్యలకు సేవలు పొంది సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రార్థన దినోత్సవం విజయవంతం చేయాలి: దుర్గం ప్రభాకర్

**అర్వపల్లి, మార్చి 28, ప్రభాతవార్త:**
ఏప్రిల్ 12 హైదరాబాద్‌లోని ఎల్బి స్టేడియంలో నిర్వహించే భారత దేశ, బంగారు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రార్ధన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దుర్గం ప్రభాకర్ అన్నారు. మంగళవారం కోమటిపల్లి గ్రామంలో పరిశుద్ద ప్రార్థన మందిరం నందు పాస్టర్ తీగల డేవిడ్ రాజ్ ఆధ్వర్యంలో తుంగతుర్తి నియోజకవర్గ పాస్టర్స్ సమావేశం నిర్వహించారు. ప్రార్ధన దినోత్సరం పోస్టర్‌ను ఆవిష్కరించారు.

# తెలంగాణతోనే పల్లెల్లో ప్రగతి: ఎమ్మెల్యే

మునగాల, మార్చి 28 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర సాధనతోనే పల్లెల్లో ప్రగతి కనిపిస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పల్లెలను అధోగతి పట్టిస్తే తెలంగాణ ప్రభుత్వం పల్లెసీమలను అభివృద్ధిపథంలో నడిపిస్తుందన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా తిప్పికొట్టాల్సిన భాద్యత కార్యకర్తలపైనే ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి సీఎం కెసిఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో నియోజకవర్గ కార్యకర్తలకు అండగా పనిచేసేందుకు తాను కంకణబద్ధుడినే ఉంటానన్నారు. సంక్షేమ పథకాలపై ప్రతి గ్రామంలో చర్చించుకునే విధంగా



కార్యకర్తలు పాటుపడాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ విధివిధానాలను పల్లెల్లో విస్తృతంగా వ్యాపించే విధంగా ఉండేందుకు కార్యకర్తలు, నాయకులు భరోసా కల్పించేందుకే ఆత్మీయ సమ్మేళనాలు ఉపకరిస్తాయన్నారు. ప్రజల కష్టాలు తెలుసుకుని ప్రజలకు సంక్షేమం కల్పించేందుకు కెసిఆర్ కృషి చేస్తున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. తొలుత ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌కు పార్టీ శ్రేణులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని శివాలయం, ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అమరవీరుల స్థూపాల వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి, జడ్పీటీసి నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సుంకర అజయ్‌కుమార్, గ్రామ సర్పంచ్ లొడంగి సంజీవ్, సొసైటీ చైర్మన్లు కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు, రాంరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు సత్తిబాబు, యలకా వెంకటరెడ్డి, అల్తాఫ్ హుస్సేన్, శ్రీనివాసరావు, నాగిరెడ్డి, కవిత, యుగంధర్‌రెడ్డి, లక్యానాయక్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం

కోదాడ రూరల్, మార్చి 28 ప్రభాతవార్త

సంపూర్ణ ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని, సరైన పోషణ, పౌష్టికాహారం, తాగునీరు, పరిశుభ్రతపై అంగన్‌వాడీ టీచర్లు, అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో మంగళవారం పోషణ పక్షం అవగాహన సదస్సులో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పోషణ లోపం ఏ ఊరిలో




కనబడకూడదన్నారు. మార్చి 20 నుండి ఏప్రిల్ 3 వరకు పోషణ పక్షం, ఆరోగ్య తెలంగాణ వేడుకలు జరుగుతాయన్నారు. చిరుధాన్యాల ప్రాధాన్యతను వివరించారు. పట్టణంలో ఉన్న మహిళ ఆరోగ్య సంస్థలో పనిచేసే ఉద్యోగులు, అంగన్‌వాడీ టీచర్లు, పొదుపు సంఘాలు, మెప్మా వర్కర్లు, ప్రజాప్రతినిధులు చిరుధాన్యాలు ఉపయోగించే విధానం, వినియోగించడం వలన కలిగే లాభాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, టిడబ్ల్యువో జ్యోతి పద్మ, సీడీపీవో విజయచంద్రిక, సూపర్‌వైజర్ బాణోతు శివకుమార్, మెప్మా సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ఆరోగ్య తెలంగాణ సాధన దిశగా ప్రభుత్వం

కోదాడ రూరల్, మార్చి 28 ప్రభాతవార్త

ఆరోగ్య తెలంగాణ సాధన దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఎంపిపి చింతా కవితా రాధారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో ఐసిడిస్ కోదాడ ప్రాజెక్టు పరిధిలోని గుడిబండ, నల్లబండగూడెం క్లస్టర్లకు సంబంధించిన అంగన్‌వాడీ కేంద్రాలకు నిర్వహించిన పోషణ పక్షం అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తల్లి బిడ్డల సంక్షేమం కోరుతూ అంగన్‌వాడీల ద్వారా పౌష్టికాహారం అందిస్తూ



సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలలో తెలంగాణ రాష్ట్రానికి పూర్వ వైభవం రానుందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి పూర్వం తెలంగాణ ఏర్పాటు తరువాత అనేలా విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసుకున్నాయని, ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం వలన సాధారణ కాన్పులు జరుగుతున్నాయన్నారు. తల్లీ బిడ్డ సంక్షేమం కోసం చిరుధాన్యాలు అందించడం వారి యోగక్షేమాలు కోరి ప్రసవం కోసం వాహనాన్ని పంపి దగ్గరుండి కాన్పు చేయించడం వంటి కార్యక్రమాల్లో అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తల కృషి ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసశర్మ, సర్పంచ్ శెట్టి సురేష్‌నాయుడు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమణ, ఎపిఎం వీరబాబు, కార్యదర్శులు జీవిత, ప్రభాకర్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, సంఘ బంధాల లీడర్లు, సభ్యులు, గర్భిణీలు, బాలింతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజకీయ కక్షతోనే పార్లమెంట్ బహిష్కరణ

కోదాడ టౌన్, మార్చి 28 ప్రభాతవార్త

రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వంపై అనర్హత వేటును తక్షణమే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి నాగిరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం వేటును నిరసిస్తూ పట్టణంలో యువకులతో కలిసి నల్ల చొక్కా ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ వద్ద మౌనదీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం కాంగ్రెస్ పార్టీ ఉద్యమించిందని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. దేశ సంపదను అదానీ, అంబానీలకు దోచి పెడుతుంటే ప్రశ్నించిన



రాహుల్‌గాంధీపై వేటు వేయడం దేనికి సంకేతం అన్నారు. నిలదీయడంపై వేటు వేయడం అంటే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆర్థిక నేరగాళ్లను వదిలేసి ప్రశ్నించే వారిని, ప్రజా సమస్యలపై పోరాడే వారిపై ఉక్కుపాదం మోపుతున్నారన్నారు. రాజకీయ కక్షతోనే కేంద్ర ప్రభుత్వం రాహుల్‌గాంధీపై వేటు వేసిందన్నారు. బహిష్కరణ ఉపసంహరించుకునేంత వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రేవంతన్న సైన్యం నియోజకవర్గ నాయకులు జలంధర్, భగత్, రాము, పాషా, పిచ్చయ్య, బాలాజినాయక్, నాగరాజు, కిరణ్, రామకోటయ్య, హరిలాల్, హస్సన్, మహేష్, రాంబాబు, ప్రేమ్, సాయి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ



నడిగూడెం, మార్చి 28 ప్రభాతవార్త

మండలంలోని కాగిత రామచంద్రాపురం ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు మంగళవారం దాత ముందుకు వచ్చి పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. బయోసైన్స్ ఉపాధ్యాయురాలు కొల్లు రామతులసి ఈ సామాగ్రిని విరాళంగా అందించారు. పరీక్ష ప్యాడ్లు, వాటర్ బాటిల్స్, పెన్నులు, పెన్సిళ్లు విరాళంగా ప్రకటించగా సర్పంచ్ ఎం. వెంకట్‌రెడ్డి అందజేశారు. దాతను అభినందించారు. విద్యార్థులు 10వ తరగతి పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఇమామ్‌సాహెబ్, రామినేని సతీష్, సిఆర్‌పి గోవర్ధన్, సునీత కుమారి, సత్యనారాయణరెడ్డి, అజ్మతుల్లా, వెంకటేశ్వర్లు, బాబు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ కార్యదర్శిగా బస్వాచారి

కోదాడ రూరల్, మార్చి 28 ప్రభాతవార్త



కోదాడ నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ కార్యదర్శిగా పట్టణానికి చెందిన పాత్రికేయులు జూలూరు బసవయ్యను నియామకం చేస్తూ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్‌గౌడ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన బసవయ్యకు నియామకపు పత్రాన్ని అందజేసి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం జరిగే పోరాటాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. నియోజవర్గ ప్రెస్‌క్లబ్ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం కార్యదర్శిగా ఎన్నికైన జూలూరు బసవయ్య మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు అంజన్‌గౌడ్, టియుడబ్ల్యుజె 143 జిల్లా అధ్యక్షుడు వజ్జె వీరయ్య, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బంకా వెంకటరత్నం, జిల్లా ప్రధాన కార్యదర్శి నారపరాజు హరికిషన్, ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షుడు పడిశాల రఘు, నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుల చిల్లంచర్ల హరికిషన్, ప్రధాన కార్యదర్శి మాతంగి సురేష్, యూనియన్ అధ్యక్షుడు వంగవీటి శ్రీనివాసరావు,, మరికంటి లక్ష్మణ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో అందరి సహకారంతో ప్రెస్‌క్లబ్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

## ఆలయానికి వాహనముల బహుకరణ

అనంతగిరి, మార్చి 28 ప్రభాతవార్త



శ్రీ రఘునాథ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా కోదాడ పట్టణానికి చెందిన కొండపల్లి బాలభాస్కర్‌రావు, వారి కుమారుడు సాకేత్ భువనేశ్వరి దంపతులు సుమారు రూ. 2 లక్షలు విలువ చేసే హనుమత్ వాహనం, శేష వాహనం, మకర తోరణం అనే వస్తువులను ఆలయ కమిటీకి అందజేశారు. మంగళవారం ఆలయంలో వాహనాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, కొండపల్లి వాసు, కొమరగిరి రంగారావు, వేనేపల్లి మనోహర్, తీగల నరసింహారావు, రమేష్, ఆలయ ఈవో తుమ్మల వెంకటచలపతి, మేనేజర్ శంభిరెడ్డి, దాత కుటుంబ సభ్యులు ఎడ్లపాటి సుబ్రహ్మణ్యం, శశాంక్, స్రవంతి, అర్చకులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా దేవబత్తిని ఎన్నిక



కోదాడ టౌన్, మార్చి 28 ప్రభాతవార్త

కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా దేవబత్తిని నాగార్జునరావు ఎన్నికైనట్లు చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ మంత్రిప్రగడ రాజారావు, అసిస్టెంట్ చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ మంద వెంకటేశ్వర్లు తెలిపారు. అధ్యక్ష పదవికి నాగార్జునావు, యడ్లపల్లి వెంకటేశ్వరరావులు పోటీ పడగా 99 ఓట్లకు గాను నాగార్జునరావుకు 74 ఓట్లు, వెంకటేశ్వరరావుకు 24 ఓట్లు పోలయ్యాయని, ఒక ఓటు ఇన్‌వ్యాలిడ్ అయిందని వారు తెలిపారు.

## ఆనందంలో వలిగొండ పట్టణ ప్రజలు

వలిగొండ ప్రభాతవార్త:



వలిగొండ పట్టణ పరిధి భీమలింగం కాల్వ నుండి మూసి బ్రిడ్జి వరకు డబుల్ రోడ్డు మంజూరి కావడంతో వలిగొండ ప్రజలు ఆనందంతో ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం బీఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, వేముల ప్రశాంత్‌రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి చిత్రపటాలకు స్థానిక ప్రధాన కూడలిలో పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కృషి ఫలితంగా పట్టణ పరిధిలో భువనగిరి చిట్యాల రోడ్డు మంజూరికి 12 కోట్లు మంజూరి చేస్తూ రోడ్డు, భవనాల శాఖ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని డబుల్ రోడ్డు విస్తరణతో వలిగొండ పట్టణ రూపు రేఖలు మారనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎమ్మె లింగస్వామి, ఎంపీటీసీ పలుసం రమేష్, ఆయిటిపాముల సత్యనారాయణ, రవీంద్ర, ప్రభాకర్, సోమనబోయిన సత్తీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన అస్సాం వ్యవసాయాధికారులు

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలోని అరుణ్‌ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ మేనేజ్‌మెంట్ హైద్రాబాద్ వారి సహకారంతో అస్సాం వ్యవసాయ అధికారులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాచీన పద్ధతి ద్వారా ఎద్దు గానుగ ద్వారా నూనెను తీయడం, జీవామృతము, ఘనజీవామృతము తయారు చేయు విధానాలను, ఐదు దొంతర్ల పద్ధతి ద్వారా పండ్ల మొక్కల పెంపకం గూర్చి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అస్సా వ్యవసాయ అధి కారులు ఉపనందా పటోరి, బోధన్ లహన్, జోయగ గోస్వామి, శ్యామల బారువ, తుర్కపల్లి ఏఈవో దుర్గేశ్వరి, ఏఈవో ఉమాదేవీ, ప్రకృతి వ్యవసాయ క్షేత్రం నిర్వహకులు డ్యాగల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో మూడు కుటుంబాలకు ఆర్థిక సహాయం

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం గంధమల గ్రామంలో ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య సహకారంతో మూడు కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని మంగళవారం కుకుట్ల మల్లయ్య, కలకుంట్ల భిక్షపతి, షగర్ల బిక్షపతి కుటుంబలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జినకల ఎల్లేష్‌యాదవ్, గ్రామశాఖ ఉపాధ్యక్షుడు జూపల్లి తిరుపతి, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు షగర్ల బాలరాజు, మండల పార్టీ ఉపాధ్యక్షులు బొత్త రాములు, సీనియర్ నాయకులు ఎలగల వెంకటేశ్వర్లు పటేల్, పెద్ద గొల్ల కృష్ణయ్య, ఆలేటి శ్రీశైలం, కుంభం వెంకటేష్, గడిపే సత్తయ్య, బొత రాజు, ఇంద్రనగరం గ్రామశాఖ అధ్యక్షుడు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు డ్రోన్ పిచికారి యంత్రంపై అవగాహన

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



మండలంలోని రేగులకుంట గ్రామంలో భారతీయ వరి పరిశోధన స్థలం రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో డ్రోన్ ద్వారా రైతుల వ్యవసాయ క్షేత్రాలలో తెగుళ్ళ పిచ్చికారి ప్రదర్శన నిర్వహించారు. వ్యవసాయ రంగంలో వస్తున్న సాంకేతిక పరిజ్ఞానంతో రైతులు తక్కువ శ్రమతో విజ్ఞానాన్ని ఉపయోగించుకుని లాభం పొందాలని అన్నారు. కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ అధికారి బీ.వెంకటేశ్వరరావు, ఎంపీపీ తండా మంగమ్మశ్రీశైలం, సేవా స్ఫూర్తి ఫౌండేషన్ మేనేజర్ గొళ్ళపెళ్ళి రత్నాకర్, ఏరువాక శాస్త్రవేత్తలు మధుశేఖర్, అనిల్‌కుమార్, మండల వ్యవసాయాధికారి ఎన్.శిల్ప, పాపియా, శృతి, తండా శ్రీశైలం, కందడి దశరథరెడ్డి, రైతులు, పాల్గొన్నారు.

## డిజిటల్ గ్రంథాలయం ప్రారంభం

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతిగృహంలో యువ ఆన్‌స్టాబబుల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూం, లైబ్రరీ, డైనింగ్ హాల్, టాయిలెట్స్‌ను స్థానిక సర్పంచ్ జెన్నాయికోడె నగేష్ మంగళ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. స్వచ్ఛంద సంస్థ కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవితా ఇంద్రారెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి యాదయ్య, హస్టల్ వార్డెన్ స్వప్న, తదితరులు ఉన్నారు.

## సహకారం సంఘం సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



రైతులకు ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘాలు కల్పించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరెడ్డి కోరారు. మంగళవారం సహకార సంఘం 45వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. రైతులు తాము తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని కోరారు. సమావేశంలో డైరెక్టర్‌లు నోముల వెంకట్‌రెడ్డి, బుడిగ వెంకటయ్య, ఎగ్గిరి యాదగిరి, వనం యాదయ్య, మార్కెట్‌పెళ్ళి మల్లమ్మ, కూరెళ్ళ శ్రీ రాములు, తండా నర్సింహా, మల్లెల రామచంద్రయ్య, పంజాల వెంకటేషం, సీఈవో యాస కిరణ్‌రెడ్డి, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కల్తీపాల తయారీదారుడు అరెస్టు

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :

భూధాన్‌పోచంపల్లి మండలంలోని కాప్రాయిపల్లి గ్రామంలో మంగళవారం కల్తీపాల తయారు చేస్తున్న పిండి జంగయ్యను పట్టుకుని స్థానిక పోలీసుస్టేషన్‌లో అప్పజెప్పారు. పట్టుబడ్డ నిందితుడి నుండి 80 లీటర్ల కల్తీపాలు, వీటి తయారీకి ఉపయోగించే 100.మి.లీ హైడ్రోజన్ పెరాక్సైడ్, 3 కిలోల స్కిమ్డ్ మిల్క్ పౌడర్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఎస్సై సైదిరెడ్డి నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పెన్నుల పంపిణీ

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామంలోని జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం ఎంపీటీసీ గిద్ద కరుణాకర్ సహకారంతో పాఠశాల విద్యా ర్థులకు పరీక్షా ప్యాడ్స్, పెన్నులను పంపిణీ చేశారు. 9వ తరగతి విద్యార్థులు, 10 తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కృష్ణ, పాఠశాల ఎస్ ఎంసి చైర్మన్ గొప్ప దుర్గారెడ్డి, ఉపసర్పంచ్ గొప్ప సిద్దారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశ ప్రజల మధ్య వైశ్యామ్యాలను సృష్టిస్తున్న బీజేపీ: ఎస్ వీరయ్య

ఆలేరు, మార్చి 28, ప్రభాతవార్త:



దేశ ప్రజల మధ్యవైశ్యామ్యాలను బీజేపీ ప్రభుత్వం సృష్టిస్తున్నదని సీపీఎం రాష్ట్ర నాయకులు ఎస్ వీరయ్య అన్నారు. మంగళవారం రోజున సీపీఎం జనచైతన్య యాత్ర ఆలేరుకు చేరుకున్న సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నుండి వైస్సాన్ గార్డెన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైయస్ యెన్ గార్డెన్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చే నరేంద్ర మోడీ ప్రభుత్వం గత ఎనిమిది సంవత్సరాలలో దేశాన్ని నాశనం చేసిందని లాభాలలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను అతి చౌకగా తన దోస్తులు కార్పొరేట్ సంస్థలకు వేసిందని కరోనా టైంలో దేశ ప్రజలందరూ అతలాకుతులమైనప్పటికీ ఆదాయాన్ని సంపదని మాత్రం వందల రెట్లు పెరిగింది. దేశ వ్యాప్తంగా బీజేపీ మతత్వవాదాన్ని నికరంగా ఎదుర్కొనే శక్తి కేవలం కమ్యూనిస్టులకు ఉందని ఆయన అన్నారు.

## భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజులు: బీర్ల ఐలయ్య

ఆలేరు, మార్చి 28, ప్రభాతవార్త:



భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఇవి చీకటి రోజులు అని ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం స్థానిక పట్టణ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఒకరోజు సత్యగ్రహ సంకల్ప్ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బావి ప్రధాని కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేసి ఇబ్బందులకు గురిచేయడాం బాధాకరమన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని దీమా వ్యక్తం చేశారు.

## ఆలేరు బార్‌అసోసియేషన్ అధ్యక్షులుగా రావుల రవీందర్

ఆలేరు, మార్చి 28, ప్రభాతవార్త:



ఆలేరు పట్టణానికి చెందిన ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా రావుల రవీందర్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి తుంగ హరికృష్ణ పర్య వేక్షణలో ఉపాధ్యక్షులుగా డప్పు వీరస్వామి, జనరల్ సెక్రటరీగా గొట్టిపాముల సాయి కృష్ణ, జాయింట్ సెక్రటరీగా ఎర్రకుంట కిరణ్‌కుమార్, కోశాదికారిగా బి. హనుమాన్, మంగళవారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

## మూడు గ్రామ పంచాయితీల రికార్డుల స్వాధీనం

### డిఎల్‌పిఓ ప్రతాప్ నాయక్

*మాడ్గులపల్లి, మార్చి 28 ప్రభాతవార్త*



మాడ్గులపల్లి మండలంలోని గంద్రవానిగూడెం సీత్యాతండా భీమనపల్లి గ్రామ పంచాయితీలలో నిధులు దుర్వినియోగంపై సమాచారాహక్కు చట్టం కింద దరఖాస్తుచేసిన వ్యక్తి ఇచ్చి ఫిర్యాదు మేరకు మంగళవారం విచారణ చేపట్టేందుకు గాను రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు మిర్యాలగూడ డివి జినల్ పంచాయితీ అధికారి ప్రతాప్ నాయక్ తెలిపారున. రికార్డులు పరిశీలించిన అనంతరం నిధులు దుర్వినియోగం ఆరోపణలు నిజమైనట్లయితే బాధ్యుతలపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో డిఎల్‌పిఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ గులాం అలీ, ఆయా గ్రామాల గ్రామ పంచాయితీల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

### జెడ్పి ఫ్లోర్ లీడర్ పాశంరామ్‌రెడ్డి

### పిడి కాళిందిని

*తిప్పర్తి, మార్చి 28, ప్రభాతవార్త :*



పారిశుద్ధ్యంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి ఆరోగ్యవంతమైన గ్రామంగా ఉండాలని నల్లగొండ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ పాశంరామ్‌రెడ్డి, పిడి కాళిందిని అన్నారు. తిప్పర్తి మండలంలోని మర్రిగూడెం గ్రామంలో స్వచ్ఛభారత్ ట్రైనింగ్‌లో భాగంగా పారిశుద్ధ్యంపై మరుగుదొడ్లు ఇంకుడు గుంతలు పరిసరాల పరిశుభ్రత నీటి నిల్వాలు. చెత్తపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామంలో మరుగుదొడ్లు కట్టని వారు ఇంకేవరైనా ఉంటే గ్రామపంచాయితీ నుంచే గ్రామ సర్పంచి కట్టించాలని సూచించారు. గ్రామంలో గతంలో తడిపొడి చెత్తడబ్బాలు ఇవ్వడం జరిగిందని ఇంకా ఎవరికైనా రానివారు ఉంటే ప్రతి ఇంటికి అందజేస్తామని తెలిపారు. గ్రామంలో పారిశుద్ధ్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన గ్రామంగా ఉంటుందని అన్నారు. ఇంటి ముందుల గ్రామాలలో పెంట దిబ్బలు లేకుండా చూసుకునే బాధ్యత గ్రామ సెక్రటరీ దీని వల్ల అంటువ్యాధులు వస్తాయని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ మహేందర్‌రెడ్డి, ఎంపిఓ నరసింహస్వామి, గ్రామ సర్పంచ్ పోకల సతీష్, ఉప సర్పంచ్ శ్రీశైలం సెక్రటరీ ప్రణతి, ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్లు ఝాన్సీ, యాదగిరి, సైదులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జలాల్‌పురంలో పోషణ పఖ్వాడ కార్యక్రమం

*తిరుమలగిరి 28 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలోని జలాల్‌పురం గ్రామంలో పోషణ మహోత్సవంలో భాగంగా పోషణ పఖ్వాడ కార్యక్రమాన్ని మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి నెమురు గొమ్ముల స్నేహలత మాట్లాడుతూ ప్రజలందరూ పౌష్టికాహారం తీసుకోని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. మహిళలు రక్తహీనత రాకుండా పోషక విలువలున్న పదార్థాలను తీసుకోవాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి దూపటి అంజలి, వైస్ ఎంపిపి సుజాత, ఆ గ్రామ సర్పంచ్ రేణుక వెంకన్న, ఎపిఎం సైదయ్య, డా.వందన,పంచాయితీ కార్యదర్శి రాధిక, ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, అంగనివాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# జనసంద్రంగా సాగుతున్న బిఎల్ఆర్ హాత్‌సే భారత్ జోడోయాత్ర

### అడుగడుగునా ఆత్మీయ పలకరింపు, కార్యకర్తల్లో నయా జోష్

*మాడ్గులపల్లి మార్చి 28 ప్రభాతవార్త*



అధికారంకోసం, కులాల మతాల పేరిట దేశప్రజలను చీల్చాలని బిజెపి ప్రయత్నిస్తుంటే రాహుల్‌గాంధీ భారతజాతిని ఏకం చేసేందుకు భారత జోడోయాత్ర చేపట్టారని మిర్యాలగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బిఎల్ఆర్ ఆధ్వర్యంలో చేపట్టిన హాత్‌సే హాత్ జోడో యాత్ర మూడవ రోజు మాడ్గులపల్లి మండలం అగా మోత్కూర్ నుంచి ప్రారంభించి గుర్రప్పగూడెం భీమనపల్లి కాల్వలపాలెం గ్రామాల మీదుగా వేములపల్లి మండలంలోని రావులపెంట చేరుకుంది. ఈసందర్భంగా బిఎల్ఆర్‌కు గ్రామగ్రామాన ప్రజలు భారీఎత్తున స్వాగతం పలికి పాదయాత్రలో బిఎల్ఆర్ కదంతొక్కారు. ఆత్మీయ పలకరింపుల నడుమ కార్యకర్తలు ఆనందో త్సాహాలతో హాత్‌సే హాత్ జోడో యాత్ర కొనసాగింది. ఈసందర్భంగా బిఎల్ఆర్ మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక వ్యవస్థను కొల్ల గొట్టిన నీరవ్‌మోడీ, లలిత్ మోడీని విదేశాల నుంచి వెనక్కి రప్పించడంలో కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పార్లమెంటులో ప్రశ్నించినందుకే రాహుల్‌గాంధీ పార్లమెంటు సభ్యత్వం రద్దు చేశారు. ఈసంఘటన తీవ్రంగా ఖండిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే ఎవరికైనా వ్యక్తిగత కక్షలతో ఏవిధంగా ఇబ్బందులకు గురిచేస్తారో చెప్పడానికి రాహుల్‌గాంధీ సభ్యత్వం రద్దుచేయడమే నిదర్శనమన్నారు. వేలకోట్ల రూపాయల కుంభ కోణంలో నిందితులు నీరవ్‌మోడీ, లలిత్ మోడీలను వెనక్కి రప్పించడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందడంతోపాటు అండగా నిలుస్తున్నారనే భావన వచ్చేలా వ్యాఖ్యలు చేసిన రాహుల్‌గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష విధించడంతోపాటు పార్లమెంటు సభ్యత్వం రద్దుచేయడం ప్రజాస్వామ్యంలో చీకటిరోజని ఆయన అభివర్ణించారు. ఇది భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థను రద్దుచేయడమని విమర్శించారు. భారతదేశంలో కేరళలలోని వాయినాడు నియోజకవర్గం నుంచి రాహుల్‌గాంధీ 12లక్షల 76,945అత్యధిక మెజార్టీ ఓట్లతో గెలుపొందారని గుర్తుచేశారు. రాహుల్‌గాంధీకి యావత్ భారతదేశం అండగా నిలుస్తుందని యూపిఎ పాలనలో నిరుపేదలకు పట్టెడన్నం పెట్టి కడుపు నింపేందుకు ఎన్ఆర్ఈజిఎస్ పథఖం ప్రవేశపెట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వమేనని పాలనలో పారదర్శకత కోసం సమాచారహక్కు చట్టాన్ని రూపొందించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు.న రైతులకు మద్దతు ధర ప్రకటించడంతోపాటు అమలు చేసేందుకు ఎఫ్‌సిఐకి అండగా నిలిచింది. కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. యూపిఎ పాలనలో అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ క్రూడ్ ఆయిల్ ధర 105డాలర్లకు పెరిగినప్పటికీ ధరల పెంపు భారం సామాన్య ప్రజలపై పడనీయకుండా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భరించిందన్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. దేశంలోని రోడ్లు విమానశ్రయాలు, ఓడరేవులు, బొగ్గు గనులు ఒక వ్యక్తిచేతిలో ఒకే వ్యక్తి వ్యాపారం కిందకి మార్పిడిచేస్తూ దేశ సంపద కొల్లగొడుతుండటాన్ని ప్రశ్నించడం నేరమా అని నిలదీశారు. దేశసంపదను అదానీ కొల్లగొడుతుంటే వాస్తవాలు వెలికితీసేందుకు జెపిసి నియామకం చేపట్టాలని ప్రతిపక్షాలు అధికారపార్టీపై ఒత్తిడితెచ్చిన స్పందన కరువైందన్నారు. నీతి, నిజాయితీకి, నిరాడంబరతకు నిదర్శనం. రాహుల్ గాంధీ ఆయన వెంట దేశ ప్రజలు ఉన్నారనే విషయాన్ని మరచిపోయి బిజెపి కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎవ్వరు అధైర్యపడవద్దని మరచిపోయి బిజెపి కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎవ్వరూ అధైర్య పడవద్దని రానున్నది ఇందిరమ్మ కాంగ్రెస్



రాజ్యమేనని మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బిఎల్ఆర్ ధీమా వ్యక్తం చేశారు. మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలనే నూతన ఉత్సాహం కార్యకర్తల్లో కనిపిస్తుందన్నారు. జోడోయాత్రలో తనతోపాటు కందకల్పిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మాడ్గులపల్లి జడ్‌పిటిసి పుల్లెంట సైదులు, వేముల ఎంపిపి పుట్టల సునీత కృపయ్య, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్, రావు ఎల్లారెడ్డి, రేగట్టె నిరంజన్‌రెడ్డి, పుట్టల శ్రీనివాస్‌లతో పాటు నియోజకవర్గ పరిధిలోని పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మాస్ కాపీంగ్ జరగకుండా పదవ తరగతి పరీక్షలు నిర్వహించాలి

*తిరుమలగిరి 28 ప్రభాతవార్త*




మాస్ కాపీంగ్ జరగకుండా పదవ తరగతి పరీక్షలు నిర్వహించాలని తహసీల్దార్ రమణరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మండలస్థాయి సిఎస్‌డిఓ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 3 నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నందున జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరీక్షలు ప్రతిష్టంగా నిర్వహించాలని ఆయన సూచించారు. పరీక్షల నిర్వహణపై ప్రత్యేకమైన చర్యలు తీసుకోని తగు జాగ్రత్తలతో పరీక్షలు నిర్వహించాలని ఆయు చెప్పారు. మాస్ కాపీంగ్‌కు ఎవరు పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్టీ కమిషనర్ దండు శ్రీను, ఎంపిఓ మారయ్య, ఏంఇఓ శాంతయ్య, ఎస్ఐ శివకుమార్, సిహెచ్ఓ బిచ్చునాయక్, సిఎస్‌డిఓలు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన ఎంపిపి

*తిరుమలగిరి 28 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండల పరిధిలోని వెలిశాల గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత మంగళవారం ప్రారం భించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగును ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలని సూచించారు. 18 సంవత్సరాలు పైబడిన వారికి ఉచితంగా కంటి పరీక్షలు చేసి అవసరమున్న వారికి మందులు, అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్య క్రమంలో జడ్పీటిసి దూపటి అంజలి, ఆ గ్రామ సర్పంచ్ ఆకుల వీరయ్య, డాక్టర్ వందన, సిహెచ్ఓ బిచ్చునాయక్, డా.సమతరాణి, పంచాయతీ కార్యదర్శి భీమ్‌జా, సూపర్‌వైజర్ స్వరూపకుమారి, లలిత, వెంకటమ్మ, ఎల్లేష్, ఆశా కార్యకర్తలు, అంగనివాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం

*తిరుమలగిరి 28 ప్రభాతవార్త*

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని తిరుమలగిరి మున్సిపాల్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్ మాట్లాడుతూ మహిళలకు రక్తహీనత రాకుండా సరైన పోషకాహారం తీసుకోవాలని ఆమె చెప్పారు.చిరు ధాన్యాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యం బాగుంటుందని చిరు ధాన్యాలలో ఎక్కువగా ఫైబర్, ప్రోటీన్స్ ఉంటాయని ప్రతిరోజు తీసుకోవాలని ఆమె సూచించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమణరెడ్డి, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను, డాక్టర్ వందన, కౌన్సిలర్ ప్రియలత, సరిత, సిహెచ్ఓ బిచ్చునాయక్, ఐసిడిఎస్ సూర్‌వైజర్ కైరునిష, అంగనివాడి టీచర్లు శోభ, అండాలు, ఫరీదా, కవిత, ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.



# పరీక్షలు భయం లేకుండా రాయాలి

శాలిగౌరారం, మార్చి 28 ప్రభాతవార్త

విద్యార్థులు ఎటువంటి భయం లేకుండా నిర్భయంగా పరీక్షలు రాసి మంచి ర్యాంకులు సాధించాలని లయన్స్ క్లబ్ జోనల్ ఛైర్మన్ ఎర్ర శంభులింగారెడ్డి అన్నారు. శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని గురజాల మాజీ సర్పంచ్ మారం వేణుగోపాల్‌రెడ్డి కుమారుడు మారం పవన్‌కుమార్‌రెడ్డి జ్ఞాపకార్థం మండలంలోని వల్లాల మోడల్ స్కూల్, వల్లాల, అడ్లూరు, ఆకారం, భైరవునిబండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు, స్కేళ్లు పంపిణీ చేశారు. పదవ తరగతిలో 10 జిపిఎ సాధించిన విద్యార్థులకు నగదు పారితోషికాన్ని దాతలు ప్రకటించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సేవలు అందించడం అభినందనీయమని జోనల్ చైర్మన్ శంభులింగారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో దాత మారం వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్ దండ రేణుక అశోక్‌రెడ్డి, గంట అంజిరెడ్డి, బుడిగె శ్రీనివాసులు, బచ్చు ఆంజనేయులు, ఆకవరం అశోకాచారి, వావిరాల రామలింగయ్యశర్మ, గుండ్ల రామ్మూర్తి, చిర్రబోయిన శ్రీనివాస్, మురారిశెట్టి కరుణాకర్, ప్రిన్సిపాల్ రాగిణి, ప్రధానోపాధ్యాయులు రమణమ్మ, వెంకటేశ్వర్లు, నాంపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# పంట నష్టంపై సర్వే మొదలు

శాలిగౌరారం, మార్చి 28 ప్రభాతవార్త

అకాల వర్షంతో జరిగిన పంట నష్టంపై వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు సర్వే మొదలుపెట్టారు. ఆదివారం సాయంత్రం ఈదురుగాలులతో రాళ్ల వర్ష o పడింది. ముఖ్యంగా ఉద్యాన పంటలు మామిడి, నిమ్మ, బత్తాయి, జామ, బొప్పాయి, కూరగాయల పంటలు భారీగా దెబ్బతిన్నాయి. లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి కంటికి రెప్పలా కాపాడుకుంటున్న పంటలు ఒక్క రోజులో ధ్వంసం అవడంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నార్కెట్‌పల్లి, కట్టంగూరు, శాలిగౌరారం మండలాల్లోని చిన్నతుమ్మలగూడెం, నక్కలపల్లి, చిప్పలపల్లి, మాంద్ర, నెమ్మాని, పరడా, అమ్మనబోలు, పల్లెపాడు, భైరవునిబండ, రామాంజపురం, ఎన్‌జి కొత్తపల్లి గ్రామాల్లో ఉద్యాన పంటలు తీవ్రంగా నష్టం జరిగిందని ఉద్యాన అధికారి రావుల విద్యాసాగర్ తెలిపారు. శాలిగౌరారం మండలంలోని నిమ్మ 20 ఎకరాలు, మామిడి ఐదెకరాలు, బొప్పాయి రెండెకరాలు నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేయడం జరిగిందని తెలిపారు. పంట నష్టం కోసం రైతు ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం, బ్యాంకు అకౌంట్, నష్టపోయిన పంట దగ్గర ఫోటో దిగి మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రైతులకు ఏవైనా సందేహాలు ఉంటే 79977 25347, 80086 38639లను సంప్రదించాలన్నారు.



# మతోన్మాద బిజెపి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడాలి

నల్లగొండ టౌన్, మార్చి 28 ప్రభాతవార్త

కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిరంకుశ ప్రజాస్వామిక పాలనకు వ్యతిరేకంగా పోరాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. మంగళవారం సిపిఐ నల్లగొండ నియోజకవర్గ కార్యవర్గ సమావేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ముఖ్యంగా ఎల్ఐసి, రైల్వే, బొగ్గు గనులను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తూ దేశ ప్రజల మీద పన్నులు వేస్తూ గ్యాస్, పెట్రోల్, డీజిల్ రేట్లు పెంచి ప్రజల నడ్డి విరిచే విధంగా పరిపాలన సాగుతున్నదని, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పేపర్ లీకేజీలో ఉన్న బాధ్యులను కఠినంగా శిక్షించాలని, టిఎస్‌పిఎస్‌సి ఛైర్మన్‌ను, కమిటీ మెంబర్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వీరస్వామి, సత్యనారాయణ, రమేష్, లెనిన్, ముత్యాలు, విఘ్నేష్, నేతి యాదగిరి, కెవిఎస్‌రెడ్డి, కౌసల్య, దోతి పాండరీ, మదార్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

కనగల్, మార్చి 28 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మంగళవారం సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం సభ్యురాలు, జనమైత్రి ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కంబాల శివలీల మాట్లాడుతూ విద్యార్థులు జాగ్రత్తగా ఏకాగ్రతతో పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు. పరీక్షలకు వారం రోజుల సమయం మాత్రమే ఉన్నందున ప్రతి నిమిషాన్ని సరిగ్గా ఉపయోగించుకుని పరీక్షలను ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. చదవడం ఎంత ముఖ్యమో సరిగ్గా రాయడం కూడా అంతే ముఖ్యమన్నారు. పరీక్షల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన మెళకువలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. పదవ తరగతి వార్షిక పరీక్షల్లో 10 జిపిఎ సాధించిన విద్యార్థులకు రూ. 2016 నగదు బహుమతి అందించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు గాదె నరసింహ, పగడాల దశరథ, నకిరేకంటి యాదగిరి, దానోజు కృష్ణమాచారి, కారింగు జానయ్య, జాజుల కృష్ణయ్య, బడుగుల శ్రీనివాస్‌యాదవ్, ప్రభుదాస్, ప్రధానోపాధ్యాయుడు శేఖర్, ఉపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సాజిద్‌అలీ, భద్రాచలం తదితరులు పాల్గొన్నారు.

# సోదయ్య మృతికి కంచర్ల సోదరుల నివాళి

చిట్యాల రూరల్, మార్చి 28 ప్రభాతవార్త



మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన సాగర్ల సోదయ్య అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆయన సోదరుడు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి గ్రామంలోని సోదయ్య నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పులమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. అనంతరం రూ. 10 వేల నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఆయన వెంట మాజీ ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు పెద్దబోయిన సత్తయ్యయాదవ్, సర్పంచ్ సుంకరి యాదగిరి, ఉపసర్పంచ్ ఉయ్యాల లింగయ్య, మాజీ ఎంపిటిసి ఆవుల నర్సింహ, ఆడెపు భిక్షం, సాగర్ల వెంకన్న, దోటి భిక్షం, వేముల భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొమ్ము భిక్షం

నాంపల్లి, మార్చి 28 ప్రభాతవార్త

టిపిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని టిపిగౌరారం గ్రామానికి చెందిన కొమ్ము భిక్షంను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కేతావత్ శంకర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు భిక్షం ఒక ప్రకటనలో తెలిపారు. తాను కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తిస్తూ అధిష్టానం తనకు బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. పార్టీ నమ్మకాన్ని నిలుపుకుంటానని, మండలంలో పార్టీ బలోపేతానికి తన శాయశక్తులా కృషి చేస్తానన్నారు.

# ఔషధ కిట్‌ల పంపిణీ

నాంపల్లి, మార్చి 28 ప్రభాతవార్త



మండల పరిధిలోని రాందాస్‌తండాలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు ఇందిర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వాతరోగం, కీళ్ల నొప్పులకు, మధుమేహం, గర్భకోశ వ్యాధులకు, స్త్రీలకు సంబంధించిన రోగాలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రజలందరికీ ఉచిత ఆయుష్ ఆరోగ్య కరదీపికలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెగావత్ నీల, వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

మర్రిగూడ, మార్చి 28 ప్రభాతవార్త



ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. మండలంలోని వెంకేపల్లి, ఖుదాభక్షుపల్లి, కొండూరు గ్రామాల్లో మంగళవారం పోషణ పక్షం కార్యక్రమాలను అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. తల్లీబిడ్డ ఆరోగ్యం ఉండాలంటే పౌష్టికాహారం అవసరమని ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారాన్ని అందజేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. చిరుధాన్యాల వంటకాలు తీసుకుంటే వాటిల్లో ఖనిజ లవణాలు సమపాళ్లలో అందుతాయన్నారు. గర్భిణీల్లో రక్తహీనత ఏర్పడకుండా ప్రతి రోజు ఆకుకూరలు, గ్రుడ్లు ఆహారంలో తీసుకోవాలన్నారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా మహిళలకు ఎంతో ప్రయోజనం జరుగుతుందన్నారు. వివిధ రకాల వంటకాలను చిన్నారులకు పౌష్టికాహారంగా అందించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్‌లు సుధాకర్, కుంభం నర్సమ్మ మాధవరెడ్డి, సూపర్‌వైజర్ పద్మ, ప్రధానోపాధ్యాయురాలు శారద, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

నిడమనూరు, మార్చి 28 ప్రభాతవార్త



మండల పరిధిలోని తుమ్మడం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మంగళవారం ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షా ప్యాడ్లు, స్టేషనరీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మోటివేషనల్ స్పీకర్ నూనె సుదర్శన్ మాట్లాడుతూ విద్యార్థులు జాగ్రత్తగా ఏకాగ్రతతో పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు. పరీక్షలకు వారం రోజుల సమయం మాత్రమే ఉన్నందున ప్రతి నిమిషాన్ని సరిగ్గా ఉపయోగించుకుని పరీక్షలను ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. చదవడం ఎంత ముఖ్యమో సరిగ్గా రాయడం కూడా అంతే ముఖ్యమన్నారు. పరీక్షల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన మెళకువలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు, సిఆర్‌పి ఆంజనేయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

చౌటుప్పల్, మార్చి 28 ప్రభాతవార్త

రానున్న పార్లమెంట్ సమావేశాల్లో మాదిగలకు బిజెపి ప్రభుత్వం ఇచ్చిన వాగ్ధానంలో భాగంగా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోయ సునిల్, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి కరుణాకర్‌లు డిమాండ్ చేశారు. మాదిగల సంగ్రామ యాత్ర 16వ రోజు లింగారెడ్డిగూడెంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ బోయ లింగస్వామి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో బోడ సునిల్ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలులో లేకపోవడం వల్ల విద్యా, ఉదోయగ రంగాల్లో మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. మోడీ సర్కార్ మాదిగలకు ఇచ్చిన వాగ్ధానాలను వెంటనే అమలు చేయాలన్నారు. ఏప్రిల్ 4న తలపెట్టిన ఛలో హైద్రాబాద్‌ను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండేటి గోపి, బోదుల లింగస్వామి, ఆరుట్ల యాదయ్య,



బొడ్డు శ్రావణ్, బోదుల మహేష్, ఊదరి వెంకటేశం, బోదుల శ్యామ్, బోదుల జీవన్, ఊదరి రామకృష్ణ, ఆరుట్ల వెంకటేశం తదితరులున్నారు.

## ప్రతిపక్షాలను తొక్కి పడుతున్న బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు : చల్లమల్ల

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 28 ప్రభాతవార్త

దేశంలో, రాష్ట్రంలో ప్రతిపక్షాలు లేకుండా చేయాలన్న కుట్రతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహారిస్తున్నాయని టి.పిసిసి ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి ఆరోపించారు. నారాయనపురం మండల కేంద్రంలో జక్కిడి చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో రాహుల్ గాంధీకి వస్తున్న ప్రజా ఆదరణను చూసి ఓర్వలేక రాహుల్‌గాంధీపై కక్ష పూరితంగా వ్యవహారిస్తూ అనర్హత వేటు వేశారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ సంస్థలకు అప్పగించేందుకు ప్రతిపక్షాలు లేకుండా చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. ఈ విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం పాటుడపాలన్నారు. ఈ సమావేశంలో రాసమల్ల యాదయ్య, ఎండి.అక్బర్ అలీ, రత్తిపల్లి యాదయ య్య ఏపూరి సతీష్, రాచకొండ రమేష్, చిలివేరు కృష్ణ, రమేష్, సోమయ్య, అడ్డు, ముసాఖాన్, జక్కా నాగభూషణ్, మినుగు గోపాల్, పూలమోని నర్సింహా, జక్కలి శ్రీశైలం, చెక్క విజయ్, వెంకటేశం, లింగస్వామి, ఏపూరి గోపాల్, వెంకటేశంగుప్తా, పున్నం రాములు, వంశీ, వాజిద్, నాజిర్, లక్ష్మణ్ నాయక్, జామ్లా, పుచ్చులా కృష్ణయ్య, కడారి రాములు, లక్ష్మయ్య తదితరులున్నారు.

## పంట రుణాలను సద్వినియోగం చేసుకోవాలి : సింగిల్‌విండో చైర్మన్ మెట్టు

బీబీనగర్, మార్చి 28 ప్రభాతవార్త

పంట పెట్టుబడి కోసం సొసైటీ అందించే పంట రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. స్థానిక ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన రైతు మహాజన సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పాడి గేదెల, గొర్రెలు, మేకల యూనిట్ల ఏర్పాటు కోసం లబి ్ధదారులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రూ.80 లక్షల రుణాలు ఇవ్వడానికి సంఘంలో నిధులు ఉన్నట్లు తెలిపారు. రూ.50 లక్షల పంట రుణాలు ఇవ్వడానికి అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఎకరాకు రూ.40 వేల చొప్పున పంట రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది 18 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఏ-గ్రేడ్ వరి ధాన్యంకు క్వీంటాకు రూ.2060, బి-గ్రేడ్ ధాన్యంకు రూ.2040 ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందన్నారు. రైతులు పండించిన పంటలను దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు



కేంద్రాల్లో విక్రయించుకుని ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ వాకిటి సంజీవరెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం బాలక్రిష్ణ, డైరెక్టర్లు సంకూరి నాగరాజు, పంజాల సత్తయ్య, జిట్ట నర్సిరెడ్డి, బద్దం అంజిరెడ్డి, బానోతు మధు నాయక్, సురక ంటి బాల్‌రెడ్డి, కొరిమిండ్ల చంద్రమణి, సిఇఓ శివ, కార్యాలయ సిబ ్బంది, రైతులు తదితరులున్నారు.

## పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

చౌటుప్పల్, మార్చి 28 ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం పనిచేస్తుందని ఆ పరిశ్రమ డిజిఎం పెండ్యాల సుధాకర్ అన్నారు. మంగళవారం 52వ జాతీయ భద్రతా దినోత్సం, మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం పరిశ్రమలోని కాలుష్య నియంత్రణ, భద్రత కోసం తీసుకుంటున్న చర్యలను సమీప గ్రామల ప్రజలు, విద్యార్థులకు, మీడియా ప్రతినిధులకు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి నిర్వహిస్తున్న తీరును ఎఫ్లూయంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఎజిఎం డివి.రాఘవేంద్రరావు సందర్శకులకు వివరించారు. కాలుష్య నియంత్రణ కోసం ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని ఎలా కట్టడి చేస్తున్నాం అన్న విషయాలను వివరించారు. పర్యావరణ పరిరక్షణ కోసం పరిశ్రమ నుంచి వెలువడే ద్రవ, ఘన రసాయనాల వ్యర్థాలను శుద్ధి చేయుట కోసం దివీస్ యాజమాన్యం రూ.కోట్లను వెచ్చించి ఇటిపి ప్లాంటును ఏర్పాటు చేసిందన్నారు. ఈ సందర్భంగా ఇటిపి ప్లాంట్ పనితీరును సందర్శకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో దివీస్ అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## సీతారాముల కల్యాణోత్సవాలకు సర్వం సిద్ధం

చౌటుప్పల్, మార్చి 28 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని గాంధీ పార్కు ఆవరణలో శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. ఈ నెల 30న నిర్వహించే కల్యాణోత్సవాల నిమిత్తం గాంధీ పార్కును చదును చేసి ప్రత్యేకంగా టెంట్లు ఏర్పాటు చేపట్టారు. ఈ పనులను మంగళవారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు మాజీ ఆలయ కమిటీ చైర్మన్ దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, దాచెపల్లి ప్రకాష్‌గుప్తా, బొబ్బిళ్ల మురళి, కాసుల వెంకటేశం, దాడి సురేందర్‌రెడ్డి, సుక్క సుదర్శన్‌లతో కలిసి పర్యవేక్షించారు. కల్యాణోత్సవాల కోసం ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. కల్యాణోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఉత్సవాల నిర్వాణ ప్రతినిధులకు సూచించారు.

## లింగోజిగూడెంలో దివీస్ ఉచిత పశువైద్య శిబిరం

చౌటుప్పల్, మార్చి 28 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగోజిగూడెంలో దివీస్ యాజమాన్యం సౌజన్యంతో మంగళవారం ఉచిత మెగా పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని మున్సిపల్ కౌన్సిలర్ బండమీది మల్లేశం ప్రారంభించగా, డా॥శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పశువుల కోసం దివీస్ యాజమాన్యం ఉచితంగా సమకూర్చిన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, జి.వెంకటేశ్వర్లు, ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు.

## రక్తదాన శిబిరం కరపత్రాల ఆవిష్కరణ

చౌటుప్పల్, మార్చి 28 ప్రభాతవార్త



ఆయాన్ష్ భార్గవ్ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఏప్రిల్ 3న భాస్కర్ థియేటర్ ఆవరణలో నిర్వహించే స్వచ్ఛంద రక్తదాన శిబిరం కరపత్రాలను మంగళవారం చౌటుప్పల్ ఇన్స్‌పెక్టర్ మల్లికార్జున్‌రెడ్డి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ బోదుల మురళి, కట్టెల లింగస్వామి, ఆంజనేయచారి, లింగస్వామి, భాను, ప్రకాష్, శివ, కాసీం, రిజ్జు, శివ, స్వామి, సుదీర్ తదితరులున్నారు.

## అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని కలెక్టర్‌కు వినతి

చౌటుప్పల్, మార్చి 28 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగోజిగూడెం మూడో వార్డులో సర్వే నెం. 43లో పేద ప్రజలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను స్థానిక కౌన్సిలర్‌తో పాటు కొంత మంది అక్రమంగా ఖబ్జా చేసి అక్రమంగ ఇంటి నిర్మాణం చేపడుతున్నారని, అక్రమ నిర్మాణాలను తొలగించి పట్టాలు ఇచ్చిన లబి ్ధదారులకు న్యాయం చేయాలని కోరుతూ మంగళవారం జిల్లా కలెక్టర్‌కు ఇండ్ల స్థలాల లబ్ధిదారులు పి.అంజమ్మ, శ్రావంతి, ముత్తమ్మ, లింగమ్మ, దుర్గమ్మ, శ్రీను, గాలమ్మ, సత్తమ్మ, పెంటయ్య, గణేష్ తదితరులు విన్నవించారు.

# ఫామ్ ఆయిల్ తోటల సాగుపై రైతులకు అవగాహన

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 28 ప్రభాతవార్త

ప్రస్తుత కాలంలో ఫామాయిల్ సాగు లాభదాయంగా ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు. నారాయణపురంలోని రైతు వేధికలో మంగళవారం రైతులకు ఫామ్ ఆయిల్ తోటల సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫామ్ అయిల్ సాగుపై రైతులకు ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటు, ఆర్థిక వనరులు, పంటల సాగు తదితర అంశాలపై వివరించారు. ఫామ్ ఆయిల్ ఒక మొక్కకు రూ.193లు కాగా రైతు వాటా కింద కేవలం రూ.20 లు చెల్లించాలన్నారు. మొక్కల యాజమాన్య నిర్వాహణ, అంతర పంటల సాగుకు ఏడాదికి రూ.4200ల చొప్పున నాలుగేళ్ల పాటు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. బిందు సేద్యం కింద ఎస్సీ, ఎస్టీ రైతులకు నూరు శాతం, బిసిలకు 90 శాతం, ఓసి రైతులకు 80 శాతం సబ్సిడి కింద బిందుసేద్యం పరికరాలను అందించడం జరుగుతుదంన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు ఎస్.శ్రీహరి, ఎంపిటిసి



గాలయ్య, మండల రైతు కో-ఆర్డినేరట్ పి.శంకరయ్య, గ్రామ కో-ఆర్డినేటర్ జక్కిడి యాదిరెడ్డి, ఉద్యానశాఖ అధికారిణి కె.కవిత, మండల వ్యవసాయ అధికారిణి జె.ఉమారాణి, పాయిల్ ఫెడ్ పీల్డ్ ఆఫీసర్ కె.హరీష్, ఎఇఒ వి.కీర్తన, కె.రవితేజ, జి.సోమప్ప, రైతులు తదితరులున్నారు.

# ప్రతి రైతుకు రుణ సౌకర్యం కల్పించడమే లక్ష్యం

## - డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి

నేరేడుచర్లటౌన్ మార్చి 28 ప్రభాతవార్త

రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయించకుండా సహకార సంఘాల ద్వారా అవసరమైన ప్రతి రైతుకురుణ సౌకర్యం కల్పించడమే లక్ష్యమని డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి అన్నారు. ఆయన మంగళవారం నేరేడుచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఆవరణలో నిర్వహించిన మహాజనసభలో మాట్లాడుతూ తమ పాలకవర్గం ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు రెట్టింపు వ్యాపారం చేసినట్లు తెలిపారు. 714 మంది రైతులతో రూ.6 కోట్ల 87లక్షల 32వేల 849ల వ్యాపారం చేసినట్లు 27మంది రైతులు రూ.10 లక్షల 5200ల లబ్ధి పొందినట్లు వివరి ంచారు. స్వల్పకాలిక రుణం ఎకరానికి రూ.38 వేలు, దీర్ఘకాలిక రుణం ఎకరానికి రూ.5లక్షలు మంజూరు చేసిన ట్లు తెలిపారు. 10,580 ధాన్యం బస్తాలు కొనుగోలు చేసినట్లు తెలిపారు. త్వరలో సహకార సంఘం ద్వారా సూ పర్ మార్కెట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్‌చల్లా శ్రీలతారెడ్డి, సహకార సంఘం డైరెక్టర్లు తాళ్ల రామకృష్ణారెడ్డి, కట్ట సత్యనారాయణరెడ్డి, నూకల వెంకటరెడ్డి, సపావట్ భీకా య్య, కుసుమ శేఖర్‌రెడ్డి, గోలి సైదులు, సివో డి.శ్రీనివాస్, సిబ్బంది టి.రామచంద్రారెడ్డి, కె.వెంకటయ్య, ఎస్.వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మట్టపల్లి హుండీ లెక్కింపు

మఠంపల్లి మార్చి 28 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినర్సింహస్వామి హుండీ ఆదాయం బుధవారం లెక్కించారు. దేవాదాయ, ధ ర్మాదాయశాఖ మిర్యాలగూడ డివిజన్ ఇన్‌స్పెక్టర్ ఇ.రమేష్ పర్యవేక్షణలో హుండీ లెక్కింపు జరిగింది. 42 రోజుల కు గాను ప్రధాన హుండీ ద్వారా రూ.5లక్షల 24వేల 750లు, అన్నదానం హుండీల ద్వారా రూ.37వేల 470 లు, మొత్తం రూ.5లక్షల 62వేల 220లు, వివిధ హుండీల ద్వారా స్వామివారికి భక్తులు కానుకల రూపంలో సమర్పించినట్లు ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు



విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్ తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో శ్రీసాయి సేవాసంఘం భక్తులతోపాటు దేవస్థాన అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు టైలు, బెల్ట్, గుర్తింపుకార్డులు పంపిణీ

మఠంపల్లి మార్చి 28 ప్రభాతవార్త



మండలంలోని భీల్యానాయక్‌తండా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జడ్‌పిటిసి జగన్‌నాయక్ చేతుల మీదుగా 6వ తరగతినుండి 10వ తరగతి వరకు చదివే విద్యార్థిని విద్యార్థులకు బెల్ట్, టైలు, గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయులు సమిష్టి కృషితో విదా ్యర్థులకు టై, బెల్ట్‌లు అందజేసేందుకు వారు చేసిన కృషి అభినందనీయమని, విద్యార్థులు మరింత ఉత్సా హంతో విద్యాబుద్ధులు నేర్చుకొని గ్రామానికి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ శాంతి, ఎంపిటిసి శౌరినాయక్, ఎస్ఎంసి చైర్మన్ నరి ్సంహ, కోటానాయక్, శంకర్‌నాయక్, రాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంశెట్టి వేణుగోపాల్, ఉపాధ్యాయులు రాజేష్, నర్మద, రమాదేవి, ఉపేందర్‌రెడ్డి, నాగయ్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి మార్చి 28 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనర సిం హస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచారు ్యలు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా తెలంగాణ ప్రభుత్వం

బీబీనగర్, మార్చి 28 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన అల్లాదుర్గం బాలమనికి వైద్య ఖర్చుల నిమిత్తం స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో సిఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరు అయిన రూ.60 వేలు, అల్లాదుర్గం చైతన్యకు రూ.60 వేలు, గుండ్ల కరుణాకర్‌కు రూ.44 వేలు మంజూరు కాగా బిఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, గ్రామశాఖ అద్యక్షులు బత్తుల శ్రీనివాస్‌గౌడ్‌లు మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమానికి బిఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్దపీఠ వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దేశం శ్రీకాంత్‌గౌడ్, మంద నాగేంద్రబాబు, భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర ఐలయ్య, మాజీ ఎంపిటిసి కడెం చంద్రశేఖర్, ఎస్ఎంసి చైర్మన్ కనకబోయిన రాజమల్లేశం, బిఆర్‌ఎస్ మండల ప్రచార కార్యదర్శి పంజాల రమేష్‌గౌడ్, నాయకులు మొల్గంరం పాండు, పెంటబోయిన వేణు, కడెం జంగయ్య, పెంటబోయిన వెంకటేశం, కనకబోయిన శ్రీరాములు, కాడిగల్ల బాబు, కుర్మిండ్ల స్వామి తదితరులున్నారు.

## విద్యుదాఘాతానికి గురైన పంచాయతీ కార్మికుడు

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 28 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండలం చిల్లాపురం గ్రామ పంచాయతీ కార్మికుడు దుబ్బాక జగన్ మంగళవారం విద్యుదాఘా తానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొర్రతండాలో విద్యుత్ ట్రాన్స్ పార్మన్‌ను ఆఫ్ చేయడానికి వెళ్లిన క్రమంలో విద్యుదాఘాతానికి గుర య్యాడు. ఈ విషయం వెలుసుకున్న గ్రామస్తులు చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌లోని సాయి సంజీవిని ఆస్పత్రికి తరలించారు.



# గర్భిణీలు అంగన్‌వాడీలను సద్వినియోగం చేసుకోవాలి

మేళ్ళచెరువు మార్చి 28 ప్రభాతవార్త

స్థానిక గ్రామపంచాయితీ ఆవరణలో మంగళవారం జరిగిన పోషణ్ పకాడ్



ఆహార సదస్సులో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాలలో ఉచితంగా అందజేస్తున్న పోషకాహారములను సది ్వనియోగం చేసుకోవాలని, ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ సదస్సులో కార్యదర్శి ఇర్ల నారాయణరెడ్డి, సూపర్‌వైజర్ సూర్యకళ, స్థానిక ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీకేంద్రాల టీచర్లు, ఆయాలు, సమభావన సంఘాల లీడర్లు, ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# 5వ విడత కల్లూరు అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ్ ఉత్సవాలు

నేరేడుచర్లరూరల్ మార్చి 28 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో 5వ విడత పోషణ్ పక్వాడ్ కార్యక్రమాని ్న నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పల్లెపంగ నాగరాజు హాజరై మాట్లాడుతూ పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. చిరు ధాన్యాలను ఆహారంగా తీసుకోవాలని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటనర్సయ్య, అంగన్‌వాడీ టీచర్లు భూదేవి, సుజాత, సిరికొండ వెంకటమ్మ, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారుల ఆరోగ్యమే ధ్యేయం

*చింతలపాలెం మార్చి 28 ప్రభాతవార్త*

పిల్లలు ఆరోగ్యంగా ఎదగాలని అప్పుడే ఆరోగ్య భారతం సాకారం అవుతుందని జడ్‌పిటిసి చింతారెడ్డి చంద్రకళ అన్నారు. మంగళవారం మండలపరిధిలోని తమ్మవరం క్లస్టర్‌తోపాటు కిష్టాపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భిణీలకు, బాలింతలకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, చిన్నారులకు తప్పనిసరిగా పౌష్టికాహారం ఇవ్వాలని, అపుడే తల్లులు ఆరోగ్యంగా ఉంటారని, పిల్లల ఎదుగుదల ఉంటుందన్నారు. అంగన్‌వాడీ సెంటర్లలో అందిస్తున్న పౌష్టికాహార పదార్థాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. ప్రతి తల్లి తన బిడ్డకు తప్పనిసరిగా పౌష్టికాహారం అందించాలని అపుడు ఆ బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. తల్లిదండ్రులు కూలీ పనులకు వెళుతూ పిల్లలకు సరైన పోషకఆహారం అందించకపోవడంతో చాలా




మంది వయసుకు తగ్గ బరువు, ఎత్తుపెరగడం లేదని తెలిపారు. ఇలాంటి వాటిని అధిగమించాలంటే పోషకాహారం(చిరు ధాన్యాలు) బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ అంజమ్మ, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ

*నేరేడుచర్లరూరల్ మార్చి 28 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులకు కందులవారిగూడెం గ్రామానికి చెందిన బొలిశెట్టి శంకర్ తమ్ముడు బొలిశెట్టి శివ జ్ఞాపకార్థం పరీక్ష ప్యాడ్‌లను శంకర్ తల్లి లలిత అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీనివాసరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## నేడు మండల సర్వసభ్య సమావేశం

*మఠంపల్లి మార్చి 28 ప్రభాతవార్త*

మండల అభివృద్ధిపై మూడు నెలలకొకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశం నేడు ఎంపిపి మూడావత్ పార్వతి అధ్యక్షతన జరగనున్నట్లు ఎంపిడివో జానకిరాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 11 గంటలకు ఎంపిడివో కార్యాలయ సమావేశమందిరంలో జరగనున్న ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

# ఉపాధిహామి ఉద్యోగుల పేస్కేల్‌కు ప్రభుత్వం కృషి

*దేవరకొండ,28మార్చి ,ప్రభాతవార్త:*

ఉపాధిహామి ఉద్యోగులకు పేస్కేల్ వర్తింప జేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని స్థానిక శాసన సభ్యులు , టిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం నల్లగొండ జిల్లా ఉపాధి హామి పథకం ఉద్యోగులు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఐకెపి ఉద్యోగుల మాదిరిగా ఉపాధిహామిలో పనిచేస్తున్న ఉద్యోగులందనికి పేస్కేల్ , ఉద్యోగుల క్రమబద్ధీకరణ , తదితర సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రంలో వారు పేర్కొన్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన అన్నారు.ఈ సందర్భంగా జిల్లా జెఏసి నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. వినతిపత్రం ఇచ్చినవారిలో జిల్లా జెఏసి చైర్మన్ నరసింహాచారి, ఏపివో యూనియర్ నాయకులు రామచంద్రం,



తుల్జానాయక్ ఇసిల యూనియన్ నాయకులు ఖాజా జ్యవుల్ హుస్సేన్, సిఓఎస్ యునియన్ నాయకులు గిరి,శౌరి, రతన్, రామచంద్రనాయక్, తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ అంధత్వ నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

*చింతపల్లి ,28మార్చి, ప్రభాతవార్త:*



సంపూర్ణ అంధత్వ నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం అని వర్కలా సర్పంచ్ వింజమూరి రవి అన్నారు. మంగళవారం గ్రామ పంచాయితి పాలక వర్గం ఆధ్వర్యంలో వర్కలా గ్రామ పంచాయితిలో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ న గ్రామంలో 18 సంవత్సరాలు పైబడినవారు,చూపు మందగించిన వారు సత్వరమే కంటివెలుగు శిభిరానికి వచ్చి ఉచిత కంటి పరీక్షలు చేయించుకోవాలని ,అవసరమైన వారికి ఉచితంగా కళ్ల అద్దాలు, మందులు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మర్ల చంద్రయ్య,డిఇవో సాజిద,గ్రామ కార్యదర్శి పద్మ,గ్రామ శాఖ అధ్యక్షుడు వరికుప్పల కృష్ణ , వార్డు సభ్యులు వింజమూరి కొండయ్య, గోపిడి సుదర్శన్ రెడ్డి, పోలె లింగయ్య, కలకొండ యాదయ్య,యామిని కృష్ణరెడ్డి, మెడికల్ క్యాంప్ ఆఫీసర్ శుభశ్రీ, ఆప్తోమెజిస్ట్ రజిత, ఏఎన్ఎంలు సుచరిత, సరస్వతి, ఆశావర్కర్లు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# నిరుపేదలకు సిఎం ఆపద్బాంధవుడు

*దేవరకొండ,28మార్చి ,ప్రభాతవార్త:*

ఆపదలో ఉన్న నిరుపేదలకు సిఎం కెసిఆర్ ఆపద్బాంధవుడు అని స్థానిక శాసన సభ్యులు , టిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 8మందికి మంజూరు అయిన సిఎంఆర్ఎఫ్ 2.60 రూపాలయల చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపద సమయంలో వైద్య ఖర్చుల నిమిత్తం సిఎం కెసిఆర్ అందజేస్తున్న సయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిఎం సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది నిరుపేదల ప్రాణాలు నిలబడ్డాయని అన్నారు.పార్టీలకు అతీతంగా ప్రభుత్వం సిఎం సహాయనిధిని అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి మారుపాకుల అరుణ సురేష్ గౌడ్, వైస్ ఎంపిపి



చింతపల్లి సుబాష్, బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు,రమావత్ మోహన్ కృష్ణకుంభం శ్రీశైలం గౌడ్, గోసుల అనంతగిరి , రేపని ఇద్దయ్య, ఎర్ర విజయ్,వెంకటయ్య ,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## చండూరు మహిళలకు డాక్టరేట్

*చండూరు,28మార్చి, ప్రభాతవార్త:*

చండూరు మండలానికి చెందిన ఇరువు మహిళలకు ఉస్మానియా యూనివర్సిటి డాక్టరేట్ ప్రకటించింది. మండల ంలోని కస్తాల గ్రామానికి చెందిన గన్నవరం నిర్మల, చం దూరు మున్సిపాలిటీ అంగడిపేటకు చెందిన రమాదేవిలు డాక ్టరేట్ పట్టాకు అర్హత సాది ంచారు. ఉస్మానియా తెలుగు శాఖనుండి ముకు రాల రమారెడ్డి సాహిత్యం





సమగ్ర పరిశీలన అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను గన్నవరం నిర్మలకు, మహాభాతరతం వ్యక్తిత్వ వికాసం అనే అంశంలో చేసిన పరిశోధనకు గాను ఇడికుడ రమాదేవికి ఉస్మానియా విశ్వవిద్యాలయం పిహెచ్‌డి పట్టా ప్రకటించింది, ఈ సందర్భంగా అఖిల భాతర విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ ప్రధాన కార్యదర్శి మద్దోజు సుదీర్‌బాబు, చండూరు సాహితి మేఖల సంస్థ సభ్యులు వారికి అభినందనలు తెలిపారు. నిర్మల ప్రస్తుతం దేవరకొండలోని కెజిబివి కళాశాలలో తెలుగు అద్యాపకురాలిగా, రమాదేవి యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి గురుకుల ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో పోషణ్ పక్షం

*చండూరు,28మార్చి, ప్రభాతవార్త:*

చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలలో మంగళవారం పోషణ్ పక్షంకార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ సుజాత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు.గర్భిణిలు ,పిల్లలు చిరుధాన్యాలు ఎక్కువగా ఆహారంగా తీసుకోవాలని, మొలకలు, రాగి జావ, క్యారెట్, బీట్‌రూట్, పుదీనా, నిమ్మ వంటివి తీసుకోవడంవల్ల రక్త హీనత సమస్యలు రావని,ఐరన్ ,క్యాల్షియం లోపాలను నివారించవచ్చున్నారు.ఏ ఒక్కరూ పౌష్టికాహార లోపంతో బాధపడకూడదని, పోషణలోపం లేని తెలంగాణ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సునీత, కేదారి,



మణెమ్మ, విజయనిర్మల, సునీత, అస్మాబేగం, జగదీశ్వరి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన లాలు నాయక్

*చింతపల్లి ,28మార్చి, ప్రభాతవార్త:*

ప్రజల దాహార్తిని తీర్చడానికి చింతపల్లి మండలంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అని బిజెపి రాష్ట్ర నాయకులు లాలు నాయక్ అన్నారు. మండలంలోని గోడుకొండ్ల , కుర్మేడలలో బిజెపి కార్యవర్గ సభ్యులు గోపిడి అనిల్‌రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఎండలు ముదురుతున్న నేపధ్యంలో బాటసారులు, మండల ప్రజలు దాహార్తితో అలమటించకుండా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా అనిల్‌రెడ్డికి ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్, కుకుడపు రామకృష్ణ, వెన్నం శేఖర్,సముద్రాల నగేష్, బొడ్డు మహేష్, గొడ్డటి మధు, కొడిదల శ్రీను, రాపర్తి సతీష్, జక్కుల రమేష్, అభినవ్, చోటు , మల్లేష్, రవి, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ప్రతిభ కనబరచాలి

**కొండమల్లేపల్లి ,28మార్చి, (ప్రభాతవార్త):**

విద్యార్థులు ప్రతిభ నైపుణ్యతను కనబరచాలని చందంపేట పిఏసిఎస్ చైర్మన్,పిసిసి సభ్యులు జాలె నరసింహా అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ఏఐఎస్ఎస్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జికె టాలెంట్ టెస్ట్ డివిజన్ స్థాయి బహుమతుల ప్రధానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి దాతగా ఆయన 4వేల రూపాయలు , షీల్డ్‌ను అందజేశారు.అనంతరం నరసింహా మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి ప్రతిభా పరీక్షలలో పాల్గొని తమ ప్రతిభను చాటాలన్నారు. ఏఐఎస్ఎస్ విద్యార్థి సంఘం వారు విద్యార్థులకు చేస్తున్న కృషిని అభినందించారు. మొదటి బహుమతిగా 4వేల రూపాయలను సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల విద్యార్థిని ఏ.అపరంజి అందుకోగా, రెండవ బహుమతి25




వందలు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి కె.సాయి దేవాన్షిత్‌రెడ్డి నగదు ,షీల్డ్ అందుకున్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, చింతకుంట్ల ఉప సర్పంచ్ యేకుల సురేష్ అనిత, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎండి. ఖదీర్, ఏఐఎస్ఎస్ మండల అధ్యక్షులు ప్రసాద్, సుభాష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొన్న బాలునాయక్

**దేవరకొండ,28మార్చి, (ప్రభాతవార్త):**



దేవరకొండ మండలం మడమడక గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవానికి టిపిసిసి ప్రధాన కార్యదర్శి నేనావత్ బాలు నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ దైవ చింతన కలిగి ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బాలునాయక్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు , పిఏసిఎస్ చైర్మన్ రెడ్డి,మాజీ టిపిసిసి అధికార ప్రతినిధి సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ చైర్మన్ వెంకటయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి స్థానిక ఎంపిటిసి గౌతమి రామసింగ్ నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, స్థానిక సర్పంచ్ అంజనేయులు , ఎన్ఎస్‌యుఐ నాయకులు నేనావత్ కుమార్‌నాయక్, సర్పంచ్ సీత్యానాయక్ , శేఖర్, ఉప సర్పంచ్ శ్రీను నాయక్, బాద్యనాయక్, సుభాష్ నాయక్ , తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న తెలంగాణ

**నిడమనూరు, మార్చి 28 (ప్రభాతవార్త)**

బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనాలు పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతున్నాయని, సీఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ది చెందుతుందని ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలాజి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మండల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రధాన పాత్ర పోషించాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలు నాయకులు, కార్యకర్తల మధ్య ఆత్మీయ అనుబంధాన్ని బలోపేతం చేస్తాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అందజేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు ప్రధాన పాత్ర పోషించాలన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలకు ఉన్న శక్తి సామర్థ్యాలు ప్రత్యర్థి పార్టీల కార్యకర్తలకు లేవన్నారు. ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టాల్సిన భాధ్యత కార్యకర్తలపైనే ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులంతా సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. బిఆర్ఎస్, తెలంగాణ రాష్ట్రం దేశానికి రోల్ మోడల్‌గా మారాయని, తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు మరెక్కడా అమలు




కావడం లేదన్నారు. సంక్షేమ పథకాలను దేశవ్యాప్తంగా అమలు చేయాలనే ఉద్దేశ్యంతోనే టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్, డిసిసిబి డైరెక్టర్ విరిగినేని అంజయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రారెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ జవాజి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి చేకూరి హనుమంతరావు, ఎంపిపి బొల్లం జయమ్మ, పోలే డేవిడ్, చిన్నవీరయ్య, వెంకటేశ్వర్రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యపాల్, జీవన్‌రావు, కేశ శంకర్, నాగేంద్ర, నారాయణ, అల్లం శ్రీను, మేరెడ్డి వెంకటరమణ, సత్యనారాయణన, ఉన్నం చిన్న వెంకటేశ్వర్లు, నరేష్, భాస్కర్, జంగిలి రాములు. సర్పంచ్‌లు జానయ్య, డైరెక్టర్లు, ఎంపిటిసిలు, బొల్లం రవి, గడ్డం నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**చండూరు28మార్చి, (ప్రభాతవార్త):**

మండలంలోని ఉడుతలపల్లి గ్రామంలో గల చెరువులోకి చేపల వేటకు వెళ్లి సోము శ్రీను(50) అనే వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కనగల్ మండలం ఎడవెల్లి గ్రామానికి చెందిన సోము శ్రీను ఉడుతలపల్లి గ్రామంలో గల చెరువులోకి చేపల వేటకు వెళ్లి మృతి చెందాడని తెలిపారు. కేసు నమోదు చేసుకుని ద ర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృ తునికి ఇద్దరు కుమా రులు,కుమార్తె ఉన్నారని తెలిపారు.



# వీడ్కోలు సమావేశం

**పెద్దవూర, మార్చి 28 (ప్రభాతవార్త)**

మండల పరిధిలోని పులిచర్ల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉపసర్పంచ్ బొడ్డుపల్లి చిరంజీవి, ప్రధానోపాధ్యాయులు సుదర్శన్‌లు మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరారెడ్డి, వెంకటరెడ్డి, మధు, శ్రీను, లింగయ్య, పాషా,



లచ్చయ్య, రాములు, జానయ్య, సైదమ్మ, నాగార్జున సైదులు, ఫర్జానా, సాంబయ్య, సిఆర్‌పి పరమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్షమాపణ చెప్పే ప్రసక్తేలేదు

**కొండమల్లేపల్లి ,28మార్చి, (ప్రభాతవార్త):**

చింతకుంట్ల సర్పంచ్ తనకు క్షమాపణ చెప్పాల్సిందేనని సోమవారం జరిగిన ప్రెస్ మీట్‌లో అన్నందుకు ఉప సర్పంచ్ యేకుల సురేష్ స్పందిస్తూ వివరణ ఇచ్చారు.గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైనవారు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నానే తప్ప మహిళగా తనను వ్యక్తిగతంగా దూషించలేదని అన్నారు. తాను ఏ తప్పు చేయలేదని , క్షమాపణ చెప్పే ప్రసక్తేలేదని అన్నారు. చట్టాలపై అవగాహన ఉంటే ఇలా రాద్ధాంతం చేసేవారు కాదని అన్నారు.అంతేకాకుండా బెదిరింపుగా మాట్లాడటం సరికాదని , వారి వాఖ్యలను బట్టి చూస్తే తనకే వారి నుండి ప్రాణ హాని ఉందని,సర్పంచ్ పంది రుద్రమ్మ, ఆమె భర్త శ్రీను రాజకీయంగా అనవసర రాద్ధాంతం చేస్తున్నారని,తనపై దాడికి కుట్ర పన్నుతున్నారని ఉప సర్పంచ్ యేకుల సురేష్ ఆరోపించారు.భవిష్యత్తులో తనకు ఏం జరిగినా దానికి వారు బాధ్యులవుతారని అన్నారు.

# రైతు ఉత్పత్తిదారుల అభివృద్దే నాబార్డు ధ్యేయం

**పెద్దవూర, మార్చి 28 (ప్రభాతవార్త)**

రైతు ఉత్పత్తిదారుల అభివృద్దే నాబార్డు ధ్యేయమని తెలంగాణ రీజనల్ నాబార్డు జనరల్ మేనేజర్ లినిగో అరుల్ సెల్వాన్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో శ్రీ సేద్య రైతు సేవా సంస్థ నల్లగొండ వారి ఆధ్వర్యంలో రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్బంగా రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటు వలన కలిగే లాభాలను వివరించారు. రైతులు సంఘటితంగా ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు. రైతు సంఘాలకు నాబార్డు సంస్థ ఆర్థికంగా, శిక్షణ పరంగా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. సుమారు 500 మంది రైతులు సంఘటితంగా ఏర్పడి రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. రైతులే యజమానులు, వాటాదారులుగా ఉండే ఈ సంఘాలతో రైతుల ఆదాయం రెట్టింపు అవుతుందన్నారు. ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా రైతులు ఎరువులు,



పురుగు మందులు విత్తనాలు అమ్మకాలతో పాటు సంఘంలోని సభ్యులు పండించిన పంటలను కొనుగోలు చేసేందుకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డు నల్లగొండ, సూర్యాపేట జిల్లాల మేనేజర్లు వినయ్‌కుమార్, సత్యనారాయణ, సిఎస్ఎఆర్ఎస్ఎ చైర్మన్ రామ్మూర్తి, పెద్దవూర రైతు ఉత్పత్తిదారుల కంపెనీ చైర్మన్ సోమా కృష్ణమూర్తి, సీఈవో ఆవుల జానారెడ్డి, డైరెక్టర్లు పవన్‌కుమార్, శ్రీనివాసరెడ్డి, అంజిరెడ్డి, అనంతమ్మ, రైతు ఉత్పత్తిదారులు ఆవుల జానారెడ్డి, ఆవుల శ్రీనివాస్‌రెడ్డి, కర్నాటి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వీడ్కోలు సమావేశం

**పెద్దవూర, మార్చి 28 (ప్రభాతవార్త)**

మండల పరిధిలోని పులిచర్ల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఉపసర్పంచ్ బొడ్డుపల్లి చిరంజీవి, ప్రధానోపాధ్యాయులు సుదర్శన్‌లు మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరారెడ్డి, వెంకటరెడ్డి, మధు, శ్రీను, లింగయ్య, పాషా, లచ్చయ్య, రాములు, జానయ్య, సైదమ్మ, నాగార్జున సైదులు, ఫర్జానా, సాంబయ్య, సిఆర్‌పి పరమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



# లింగస్వామి కుటుంబానికి చెక్కు అందజేత

**చిట్యాల, మార్చి 28 (ప్రభాతవార్త)**

మున్సిపాలిటీ పరిధిలోని గుండ్లపల్లి లింగస్వామి గత కొన్ని నెలల క్రితం నార్కెట్‌పల్లి మండలం ఏపీలింగోటం వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. లింగస్వామి బిఆర్ఎస్ పార్టీ క్రియాశీల సభ్యుడిగా ఉన్నారు. మంజూరైన రూ. 2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి చేతుల మీదుగా లింగస్వామి భార్య వెంకటమ్మకు అంద జేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, నాయకులు గుత్తా అమిత్‌రెడ్డి, ఎంపీపీ కొలను సునీత వెంకటేష్‌గౌడ్, జడ్పీటీసీ సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, 10వ వార్డు కౌన్సిలర్ సిలివేరు మౌనిక శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ హయాంలోనే వ్యవసాయరంగం అభివృద్ధి చెందుతుంది;

## చైర్మన్ నంధ్యాల భిక్షంరెడ్డి



రామన్నపేట, మార్చి28 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ హయాంలోనే రాష్ట్రంలో వ్యవసాయరంగం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ నంధ్యాల భిక్షంరెడ్డి స్పష్టం చేశారు. సంఘం భవనం ఆవరణలో మంగళవారం నిర్వహించిన అర్ధవార్షిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా కన్స్యూమర్ స్టోర్స్ లాంటి వ్యాపారం చేయడానికి సొంత భవనం లేనందున, పాత బిల్డింగ్ నాణ్యత లోపించడం తగు భద్రత లేకపోవడం ఇప్పటి వరకు రైతులు ఇబ్బందులు ఎదర్కొన్నారని తెలిపారు. గోదాం నిర్మాణానికి సభ్యుల ఆమోదం మేరకు వ్యవసాయ మార్కెట్ కార్యాలయానికి ఎదురుగా ఒక ఎకరం భూమిని కొనుగోలు చేసినట్లు చెప్పారు. వాయిదాలు మీరిన రైతుల నుండి డబ్బుల రికవరీకి సభ్యులు సహకరించాలని, వీటి వసూలుకై ఉన్నతాధికారుల నుండి తీవ్ర ఒత్తిడి వస్తున్నట్లు, రుణాలు తీసుకున్న రైతులు ఇప్పటికైనా వాయిదాలు చెల్లించాలని లేని యెడల శాఖపరంగా చట్టపరమైన చర్యలు తీసుకోవలసి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఈ.వో జంగారెడ్డి, సభ్యులు కన్నెగంటి వెంకటేశ్వరాచారి, నక్కా యాదయ్య, పిట్ట విజయ్‌కుమార్‌రెడ్డి, ఫైళ్ల వెంకటరెడ్డి, మంటి అక్కమ్మ, మంగళంపల్లి కొండల్‌రెడ్డి రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మునుగోడు ఎమ్మెల్యేకు ఉపాధి మరియు సెర్పు ఉద్యోగుల వినతి

మునుగోడు, మార్చి 28, ప్రభాతవార్త :



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జెఏసి మరియు సెర్పు ఉద్యోగులు మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి మంగళవారం ఉపాధి హామీ ఉద్యోగులకు పే స్కేల్ కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు అందజేసి కృషి చేస్తానని ఉద్యోగులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసి ప్రతినిధులు గుంటుక వెంకటేశం, కవి రమణ, మునుగోడు మండల ఏపిఓ శ్రీనయ్య టెక్నికల్ అసిస్టెంట్ నాగరాజ్, రమేష్, మునుగోడు నియోజకవర్గం ఉపాధి హామీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# డ్‌పిటిసి చొరవతో ఆమనగల్లు గ్రామంలో నీటి సమస్య పరిష్కారం

వేములపల్లి, మార్చి 28 ప్రభాతవార్త

మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషిచేస్తానని వేములపల్లి జడ్‌పిటిసి ఇరుగు మంగమ్మ వెంకటయ్య తెలిపారు. మండలంలోని ఆమనగల్లు గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి కొద్ది బోరు మోటార్ వేయించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కోల పాపయ్య, ఎంపిటిసి మేక లలితరవి పార్టీ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి పిట్టల సైదులు, రైతు సమన్వయసమితి అధ్యక్షులు మున్నా గోపాల్, బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామశాఖ అధ్యక్షులు వల్లంపట్ల వెంకన్న, బంటు రామాంజనేయులు, బిసి సెల్ అధ్యక్షులు నాలబాల సత్యం, యూత్ అధ్యక్షులు గడ్డం అశోక్, కార్మిక విభాగం అధ్యక్షులు చిర్రబోయిన సతీష్, నాయకులు మద్దెబోయిన శ్రీను, బంటు వెంకన్న, నిమ్మనగోటి యాదగిరి, ముండ్ల చిన్నవెంకన్న, నాలబాల గోపి, దండెం శ్రీను, సొల్లేటి మదనాచారి తదితరులు పాల్గొన్నారు.



# పౌష్టికాహార లోపం నివారణకు పోషణ పఖ్వాడ్



నాగారం 28 ప్రభాతవార్త

ప్రజల్లో వచ్చే పౌష్టికాహార లోప సమ్యలను ఎదుర్కోనేందుకు పోషణ పఖ్వాడ్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు సూర్యాపేట ఆర్డిఓ రాజేంద్రకుమార్ అన్నారు. మంగళవారం నాగారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోషణ పఖ్వాడ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అధిక శాతం జనాభా రక్తహీనత పౌష్టికాహార లోపం లాంటి సమస్యలతో భాధపడుతున్నారని అన్నారు. పౌష్టికాహార లోపం నివారణకు తీసుకోవాల్సిన ఆహార నియమాలను పోషణ పఖ్వాడ్ కార్యక్రమంలో తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాలింతలకు గర్భిణీలకు డ్రై ఫ్రూట్స్ పల్లి పట్టీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, ఎంపిపి కూరం మణి వెంకన్న, ఎంపిడిఓ శ్రీనివాస్, ఏపిఎం ఆనంద్, వైద్యాధికారి నాగేష్, అంగనివాడి సూపర్‌వైజర్ అనురాధ, సర్పంచ్ స్వప్న, మండల సమాఖ్య కార్యదర్శి సూర్యకాంతం, ప్రధానోపాధ్యాయులు వెంకన్న, పిఈటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇటుకులపాడులో కన్నులపండువగా మండల పూజ

శాలిగౌరారం,మార్చి 28 ప్రభాతవార్త

శాలిగౌరారం మండలంలోని ఇటుకులపాడు శివాలయంలో మండప పూజ మంగళవారం ఘనంగా నిర్వహించారు. గత ఫిబ్రవరి 16వ తేదీన శివాలయం బొడ్రాయి ప్రతిష్టాపన నేటికీ 41 రోజు పూర్తి చేసుకున్న సందర్భంగా మండప పూజ ఘనంగా నిర్వహించారు. ఉప్పల పనింద్రశర్మ,లక్ష్మీప్రసాద్,త్రినేత్ర శర్మ,ధీరథశర్మ, ప్రవీణ్‌శర్మ ఆధ్వర్యంలో శివాలయంలో విగ్నేశ్వర పూజ హోమం అభిషేకం కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శీలం యాదయ్యగౌడ్, ఉప సర్పంచి సునీతరామచంద్రు, సాదుల వెంకన్న, దేవరకొండ రాంబాబు, రాణి, అక్కినపల్లి మధు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ తప్పని సరిగా పోషకాహారం తీసుకోవాలని: పద్మ



మిర్యాలగూడ అర్బన్, మార్చి 28 ప్రభాతవార్త

ప్రతి ఒక క్కరూ తప ్పని సరిగా పోషకాహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శిలి ్పరెడి ్డ పద్మ అన్నారు. మంగళవారం పట ్టణంలోని సీతారాంపురం సెక ్టర్‌లోని 43వ వార ్డు అంగన్‌వాడీ 3వ సెంటర్‌లో పోషణ్ పక ్వాడ నిర ్వహించిరు. పోషక పదార ్థాలు చిరుధాన్యాలు ఆకుకూరల ప్రదర్శనలో ఉంచి వాటి వల ్ల కలిగే ప్రయోజనాలను గర్భిణీలు, బాలింతలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాటా ్లడుతూ చిరుధాన్యాలు తీసుకోవడంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ ్చని, గన్‌వాడీ కేంద్రాలో ్ల పోషక పదార్థాలు అందిస ్తున్నమని లబి ్ధదారులు వాటిని తీసుకొని ఆరోగ్యండా ఉండాలన్నారు. పిచు, మాంసకృత ్తులు అధికంగా ఉంటాయని వాటిని తీసుకోవడం వల ్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, రక్తహీనతను అధిగమించవచ ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచరు ్ల షభనా, షాహీన్, మెరాజ్ సులా ్నా, ఆయా రాధబాయ్, జగదేశ ్వరి, సైదమ్మ, అశవర ్కర్ వసంత, లబ్ధిదారులు కిశోర బాలికలు తదితరులు పాలొ ్గన్నారు.

# క్రీడాకారులు ప్రతిభకనబర్చి ఉన్నతస్థాయి ఎదగాలి

మిర్యాలగూడ క్రైం, మార్చి 28 ప్రభాతవార్త



యువత క్రీడలతో పాటు చదువులో రాణించాలని వన్‌టౌన్ సిఐ రాఘవేందర్ అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని క్లియోస్పోర్ట్స్ అరేనా స్టేడియంలో కొనసాగుతున్న రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలో ్ల భాగంగా మంగళవారం కెవిఎస్ఆర్యూ, రాణా ప్రతాప్ జట ్ల మద ్య మ్యాచ్‌ను బ్యాడ్మింటన్ జిల్లా కోచ్ మారబోయిన రామకృష ్ణ, టిసిఎ జిల్లా కోచ్ కావలి వెంకన్న, సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు కోదాటి సత్యంతో కలిసి టాస్‌వేసి ప్రారంభించారు. స ్వయం క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు ప్రతిభకనబరి ్చ ఉన్నతస్థాయికి ఎదగాలని, క్రీడలు మానసిక ఉలా ్లసాన్ని ఎంతో దోహదపడుతాయన్నారు. అనంతరం జగడం క్రాకర ్స స ్పాన ్సర్ చేసిన టీషర ్ట్ క్రీడాకారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జగడం అశోక్, కాటేపల్లి ఉదయ్‌కుమార్, ప్రేమ్, కోదాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుల ఆర్థికసాయం

నాగారం 28 ప్రభాతవార్త

నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన కోరేపు



సోమయ్య కుమారుడు కోరేపు వెంకటేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న పదవ తరగతి మిత్రులు ఆయన కుటుంబాన్ని సందర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రూ.28116 ఆర్థికసాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆర్థికసాయం అందజేసిన వారిలో ఎలమకంటి సోమయ్య, నర్సింగ అంజయ్య, సిద్దం రవి, మేడోజు నరసింహాచారి,రవి తదితరులు ఉన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేసిన బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు దంపతులు

*నకిరేకల్, మార్చి 28, ప్రభాతవార్త :*



బిజిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని నోముల, ఒగోడ్, కడపర్తి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు పరిక్ష ప్యాడ్‌లు, పెన్నులు, స్కేల్లు అందజేసిన నకిరేకల్ ఎంపిపి దంపతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి సందిగ్ధాలకు గురికాకుండా , పరీక్షా సెంటర్‌లకు గంట ముందుగానే చేరేవిధంగా ప్లాన్ చేసుకోవాలని, ప్రశాంతమైన ఆలోచనలతో పరిక్షలు రాసి మంచి గ్రేడులు సాధించాలని ఎంపిపి దంపతులు సూచించారు. ఈ కార్యక్రమంలో నోముల, ఒగోడ్ ఎంపిటిసి సభ్యులు సామ మల్లమ్మ, లోడే సాగర్, మంగల పల్లి ఉపసర్పంచ్ శ్రీనుయాదవ్, పాలెం ఉపసర్పంచ్ మాల్లారెడ్డి, ఆయా పాఠశాల ఉపాధ్యాయ బృందాలు మరియు ఆయా గ్రామాల బిజిఆర్ సైన్యం యువత భారీగా పాల్గొన్నారు.

## స్థానిక శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు పదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు

*నకిరేకల్, మార్చి 28, ప్రభాతవార్త :*



9వ తరగతి విద్యార్థులు 2023 24 సంవత్సరంలో 10వ తరగతికి వెళ్ళడానికి ఆహ్వానం సమావేశం సంయుక్తంగా నిర్వహించడం జరిగింది. పదవ తరగతి విద్యార్థులు తమ తమ అనుభవాలను పంచుకొని 9వ తరగతి వారికి సూచనలు చేసినారు. విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ మారుపాక నర్సయ్య ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఉన్నత ప్రమాణాలతో ఉన్నత స్థాయికి వెళ్ళాలని ఆకాంక్షించారు. విషయ బోధకులు చదివిన విషయాలనే మళ్ళీ మళ్లి చదివి పరీక్ష విధానానికి అనుగుణంగా తయారు కావాలని తెలిపినారు. పాఠశాల ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ సమయ పాలన గురించి ఏ ప్రశ్న ఎలా ముందుగా ఎంపిక చేసుకోవాలో వివరించినారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమమునకు కరెస్పాండెంట్ నర్సయ్య జ్యోతి ప్రజ్వలన చేయగా ఏఓ సురేష్ వందేమాతరంతో కార్యక్రమం ప్రారంభమై సరితా మేడం వందన సమర్పణ చేశారు.

## వివోఏల సమ్మెకు అనుమతి ఇవ్వాలని మండల ఏపిఎంకు వినతి పత్రం

*గుర్రంపోడ్, మార్చి 28, ప్రభాతవార్త :*



రాష్ట్రంలోని వివోఏలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేంతవరకు సమ్మె కొనసాగించేటందుకు అనుమతి ఇవ్వాలని మంగళవారం మండల సంఘమిత్ర కార్యాలయంలో ఐకెపి అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ మహేశ్వర రావుకు మండల విఓఏల సంఘం అధ్యక్షురాలు సల్వాది సైదమ్మ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేసినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యురాలను చైతన్య పరచడంలో విఓఏల పాత్ర చాలా కీలకమైందని శ్రమకు తగిన వేతనము ఇవ్వకపోడంతో పాటు రోజు రోజుకు పనిభారం ఎక్కువ కావడం వల్ల సక్రమంగా వేతనాలు అందక పోవడంతో విఓఏలు ఇబ్బందులకు గురవుతున్నారని శ్రమకు తగిన వేతనం ఇచ్చి విఓఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఇన్సూరెన్స్ సౌకర్యంతో పాటు హెల్త్ కార్డులను మంజూరు చేయాలని అన్నారు. కనీస వేతనం రూ. 26వేలు అందజేసి విఓఏలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో విఓఏలు రజిత రుద్ర యాదమ్మ, లక్ష్మి, ధనమ్మ, రమణ, నాగమణి, సునీత, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: ఎమ్మెల్యే

*చిట్యాల, మార్చి 28 ప్రభాతవార్త*



బిఆర్ఎస్ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సూచించారు. మంగళవారం స్థానిక బిఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాక ముందు, తెలంగాణ వచ్చిన తరువాత మార్పును కెసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, అభివృద్ధిని ప్రజలకు వివరించాలని ఆయన తెలిపారు. గతంలో కరెంట్ ఎప్పుడు వస్తుందో, పోతుందో తెలియని పరిస్థితి ఉండేదని కానీ ప్రస్తుతం అన్ని రంగాలకు 24 గంటల కరెంట్ అందజేస్తున్నామని తెలిపారు. సాగునీరు, తాగునీరు, 24 గంటల కరెంట్ అందజేస్తున్న దేశంలోని ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని తెలిపారు. దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ రాష్ట్రం వచ్చిందని దానికి కెసిఆర్ కృషి ఎంతో ఉందని తెలియజేశారు. గతంలో తెలంగాణ నుండి ఇతర ప్రాంతాలకు పనుల నిమిత్తం వలస వెళ్లే వారని, కానీ ప్రస్తుతం కెసిఆర్ పాలనలో ఇతర ప్రాంతాల వారు తెలంగాణకు వలస వస్తున్నారని తెలిపారు. రైతుబంధు, రైతుభీమా, కళ్యాణలక్ష్మి, ఆసరా పింఛన్లు తదితర పథకాలు అమలు చేస్తున్న కెసిఆర్‌ను ఆదరించాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి ఉందన్నారు. మాయమాటలు చెప్పే కాంగ్రెస్, బిజెపిల ఉచ్చులో పడరాదని ముచ్చటగా మూడోసారి కూడా కెసిఆర్ ముఖ్యమంత్రిగా అండగా ఉండాలని కోరారు. జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి మాట్లా డుతూ మిషన్ కాకతీయతో చెరువులు నింపిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనన్నారు. గుత్తా అమిత్‌రెడ్డి మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న కెసిఆర్‌కు ప్రతి అక్క చెల్లి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, ఎంపిపి కొలను సునీత వెంకటేష్, జడ్పీటీసి సుంకరి ధనమ్మ యాదగిరి, పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల ఐలయ్య, కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, కార్యదర్శి జిట్టా చంద్రకాంత్, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, చిట్యాల పట్టణ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీపై అనర్హత వేట నియంతృత్వానికి నిదర్శనం

*చిట్యాల రూరల్, మార్చి 28 ప్రభాతవార్త*



ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ రాహుల గాంధీ పార్లమెంట్ సభ్యత్వంపై అనర్హత వేటు వేయడం బిజెపి నియంతృత్వానికి నిదర్శనమని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్‌గౌడ్ విమర్శించారు. దీనిని నిరసిస్తూ మండలంలోని గుండ్రాంపల్లిల గ్రామంలో సర్వీస్ రహదారిపై మంగళవారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ రాజకీయ విమర్శలను వ్యక్తిగత కక్షగా తీసుకుంటునా న్నరని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందుకే రాహుల్ గాంధీ సభ్యతా న్ని రద్దు చేసి తప్పుడు కేసులు బనాయించి రాజకీయ దురుద్దేశ్యంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడడం అప్రజాస్వామికమన్నారు. భారత్ జోడో యాత్రపై ప్రజల నుండి విశేష స్పందన వస్తున్నందుకు చూసి ఓర్వలేక ఇలాంటి చర్యలకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ వైస్ ఎంపిపి బండ కిష్టయ్య, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నమ్ముల కిరణ్, వార్డు సభ్యులు అంబాల ప్రవీణ్, సీనియర్ నాయకులు అన్నె బోయిన కృష్ణ, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతరబోయిన శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు దోర్నాల వంశీ, ప్రధాన కార్యదర్శి జిల్లా వెంకటేష్, బండ నవీన్, జవాజి మహేష్, రెడపాక కిషోర్, చెరుకు శివ, బాతరాజు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## భాదిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే


*చిట్యాల రూరల్, మార్చి 28 ప్రభాతవార్త*



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన చిన్నం లింగమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం మంగళవారం మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. రూ. 5 వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన లోడే అండాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. రూ. 5 వేల నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు కాటం వెంకటేష్, సింగిల్‌విండో డైరెక్టర్ ఏనుగు రఘుమారెడ్డి, నాయకులు బట్టు ఐలేష్, కాటం సత్తయ్య, గోలి గణేష్, అంతటి నర్సింహ, దేశబోయిన మల్లేష్, ఏనుగు సుధాకర్‌రెడ్డి, అంతటి రాజు, కూరాకుల సురేష్, సుధీర్, గోలి మహేష్, అంశాల సత్యనారాయణ, రూపని అజిత్, మేడి రాజు, శ్రీకాంత్, ఆశయ్య తదితరులు పాల్గొన్నారు.

## సోడయ్య మృతికి అమిత్‌రెడ్డి నివాళి

*చిట్యాల రూరల్, మార్చి 28 ప్రభాతవార్త*



చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన సాగర్ల సోడయ్య అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి గ్రామంలోని సోడయ్య నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. అనంతరం రూ. 10 వేల నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఆయన వెంట ట్రస్టు సభ్యులు ఉయ్యాల నరేష్‌గౌడ్, దోటి భిక్షం, రాచమల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భవ దినోత్సవ సభను జయప్రదం చేయండి

*నకిరేకల్, మార్చి 28, ప్రభాతవార్త :*

నేడు సాయంత్రం 3 గంటలకు హైద్రాబాద్‌లో జరుగుచున్న 41 సంవత్సరాల ఆవిర్భవ సభ జరగనున్నది. నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల నాయకులు స్వచ్ఛందంగా తరలి వెళ్ళాలని బయలు దేరే ముందు అన్ని మండల హెడ్‌క్వార్టర్ ముందు పార్టీ జెండాను ఎగర వేసుకొని వెళ్ళాలని తెలుగుదేశం పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి యాతాకుల అంజయ్య తెలియజేశారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

*తిరుమలగిరి 28 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామం బిక్కేరు వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకోని మైనింగ్‌కు అప్పగించామని ఎస్ఐ శివకుమార్ చెప్పారు. ఏలాంటి పర్మిషన్ లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే కేసులు నమోదవుతాయని ఆయన తెలిపారు.

# గులాబి జెండాతో ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాయి

నల్లగొండ టౌన్, మార్చి 28 ప్రభాతవార్త

గులాబి జెండాతో తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాయని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి స్పష్టం చేశారు. నల్లగొండ నియోజకవర్గ పరిధిలోని మండలంలోని అప్పాజీపేట గ్రామంలో మంగళవారం జరిగిన బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. మునుగోడు నియోజకవర్గ పరిధిలో ఆరేళ్ల వ్యవధిలోనే ఫ్లోరోసిస్‌ను పారదోలింది అంటే అది గులాబి జెండా శక్తి అన్నారు. రైతుబంధు, రైతుబీమా పథకాలు యావత్ యావత్ దేశంలో ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే అవ ులవుతున్నాయ న్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అత్యంత ప్రతిష్టాత ్మకంగా చేపట్టిన మిషన్ భగీరథతో ఇంటింటికి మంచినీరు అందించే పథకం సైతం గులాబి జెండా ఎగురుతున్న తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఉందన్నారు. చీకట్లను పారదోలి నిరంతరం 24 గంటలు నాణ్యమైన నిరంతర విద్యుత్ ప్రసారమవుతుంది కూడా తెలంగాణలో మాత్రమేనని స్పష్టం చేశారు. 2014కు ముందు 75 ఏళ్లగా మోసిన జెండాలు ఈ పథకాలు ఎందుకు ఇవ్వలేకపోయాయని, ఇప్పుడు ఎలా ఇస్తున్నారోనని జరిగిన మార్పును కూలంకుశంగా అధ్యయనం చేయాలని ఆయన కోరారు. నూతనంగా ఏర్పాటు అయిన తెలంగాణలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టడం ద్వారానే ఇన్ని సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. బిజెపి, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇప్పటికీ ఈ తరహా పథకాల ఊసే లేదన్నారు. అందుకే తెలంగాణను మళ్లీ చీకట్లోకి నెట్టే కుట్రలకు బిజెపి తెరలేపిందన్నారు. తెలంగాణకు కేంద్రం నుండి రావాల్సిన రూ. 30 వేల కోట్లు మంజూరు కాకుండా అడ్డుతగులుతున్నారని ఆయన మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అందజేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు ప్రధాన పాత్ర పోషించాలన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలకు ఉన్న శక్తి సామర్థ్యాలు ప్రత్యర్థి పార్టీల కార్యకర్తలకు లేవన్నారు. ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టాల్సిన భాధ్యత కార్యకర్తలపైనే ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులంతా సమ న్వయంతో ముందు కెళ్లాలని సూచించారు. బిఆర్ఎస్, తెలంగాణ రాష్ట్రందేశానికిరోల్ మో డల్‌గా మా రాయని, తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు మరెక్కడా అమలు కావడం లేద న్నారు.



సంక్షేమ పథకాలను దేశవ్యాప్తంగా అమలు చేయాలనే ఉద్దేశ్యంతోనే టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చినట్లు తెలిపారు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు రావుల శ్రీధర్‌రెడ్డి, నిరంజన్‌వలి, కటికం సత్తయ్యగౌడ్, చీర పంకజ్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, ఆలకుంట్ల నాగరత్నం, దేప వెంకట్‌రెడ్డి, బకరం వెంకన ్న, గాదె రాంరెడ్డి, సంకు ధనలక్ష్మి, కొప్పు విమలమ్మ, పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి, బడుపుల శంకర్, తవిటి కృష్ణ, పబ్బత్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్ధేశిత లక్ష్యాల మేరకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలి

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :

జిల్లాలో నిర్దేశిత లక్ష్యాల మేరకు బ్యాంకర్లు రుణాలు మంజూరు పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా అన్నారు. జిల్లా అభివృద్ధికి వివిధ సంక్షేమ శాఖలు చేపడుతున్న ఆర్థిక, చేయూత పథకాలు అర్హులైన లబ్ధిదారులకు, పంట రుణాలు రైతులకు, విద్యకు సంబంధించిన రుణాలు సకాలంలో చేరేలా బ్యాంకర్లు, సంబంధిత శాఖాధికారులు కృషి చేయాలని అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ హాల్ నందు వివిధ కార్పొరేషన్ల రుణాలు, ప్రభుత్వ పథకాల అమలు తీరుపై బ్యాంకర్లతో డిసిసి, ఎల్.ఆర్.సి. త్రైమాసిక సమావేశం నిర్వహించి వార్షిక రుణ ప్రణాళికతో డిసెంబర్‌నాటికి సాధించిన లక్ష్యాలు సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వార్షికరుణ ప్రణాళిక కేటాయింపు రూ. 8091 కోట్లు కాగా రూ. 9790 కోట్లు ప్రాధాన్యత, ప్రాధాన్యేతర రంగాలు, ఇతర రంగాలకు రుణాలు అందించినట్లు తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ. 6479 కోట్లకు గాను రూ. 4541 కోట్లు రైతులకు రుణంగా డిసెంబర్ 2022 నాటికి అందించినట్లు మార్చి చివరి నాటికి లక్ష్యం పూర్తి చేయాలని అన్నారు. ఎంఎస్ఎం ఈ కింద రూ. 1538 కోట్లకు రూ. 752కోట్లు అందించినట్లు తెలిపారు. షెడ్యూల్ కులాల సేవా సహకార సంస్థ, గిరిజన సంక్షేమ శాఖ కింద మంజూరు చేసిన ఆర్థిక చేయూత యూనిట్‌లు ఆయా శాఖల అధికారులు పెండింగ్ వాటిని గ్రౌండింగ్ పూర్తి చేయాలని అన్నారు. ఎక్కువ మంది గ్రౌండింగ్ పూర్తి చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలని అన్నారు. 15 రోజులకొకసారి




బ్యాంక్ వారీగా సమీక్ష నిర్వహించాలని ఎల్.డి.ఎం.ను అదనపు కలెక్టర్ ఆదేశించారు. మహిళా అభివృద్ధికి ఎస్.హెచ్.జి గ్రూపులకు నిర్దేశించిన పద్ధతిలో రుణాలు మంజూరు చేయాలన్నారు. పిఎం స్వానిధి కింద ముదవ విడత రుణం మంజూరు అర్హులైన వారికి అందజేయాలని అన్నారు. సమావేశంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్వయం ఉపాధి శిక్షణ సంస్థ 2021 22 కార్యక్రమాల నివేదికను అదనపు కలెక్టర్ విడుదల చేశారు. ఇట్టి కార్యక్రమంలో 2023 సంవత్సరమును ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరముగా ప్రకటించిన సందర్భంగా పర్యావరణవేత్త మిట్టపల్లి సురేష్ గుప్తా, చిరుధాన్యాల ఆహార పదార్థాల అందించడం జరిగింది. అడిషనల్ కలెక్టర్ అన్నీ శాఖ అధికారులతో పాటు బ్యాంకర్స్‌ను కూడా అధికార సమావేశముల్లో మిల్లెట్స్ ఆహార పదార్థాములను విధిగా అందించాలని సూచించడం జరిగింది. సమావేశంలో ఎల్.డి.యం శ్రామిక్, డిఆర్‌డిఓ కాళిందిని, నాబార్డ్ డి.డి.యం వినయ్, ఎస్‌బిఐసియం మురళీ, బ్యాంకు మేనేజర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

హుజూర్‌నగర్ మార్చి 28 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా ఉన్నాయని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మున్సిపాలి ్పరిధిలోని 2వ వార్డు మల్లన్ననగర్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాచేపడుతున్న కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం ఎమ్మెల్యే సైదిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలోనే ప్రథమస్థానంలో ఉన్నాయని, కంటి వెలుగు కార్యక్రమం ద్వారా 8 సంవత ్సరాల వయసు గల పిల్లల నుండి వృద్ధుల వరకు ఎటువంటి దృష్టిలోపం ఉన్నా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమగు శస్త్ర చికిత్స, కళ్లద్దాలు ఇవ్వడంజరుగుతుందన్నారు. అన్ని గ్రామ పంచాయితీలలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేసి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు చేసి కంటి అద్దాలు అందిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని విజయవం తం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, అమర్, కౌన్సిలర్ జక్కుల శంభయ్య, గుండా ఫణికుమారి, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భయాన్ని వీడి ప్రశాంతంగా పరీక్షలు రాయాలి..

త్రిపురారం, మార్చి 8 ప్రభాతవార్త

మండలంలోని 2022-23 విద్యా సంవత్సరంలో రెండు పరీక్ష కేంద్రాల్లో వచ్చే 3 నుండి 13 వరకు నిర్వహించే పదవ తరగతి పరీక్షలకు అవసరమైన ఏర్పా ్టట్లు పూర్తి చేసినట్లు ఎంఇఓ బాలాజీనాయక్ తెలిపారు. స్థానికంగా ఆయన మాట్లాడుతూ త్రిపురారం జిల్లా పరిషత్ హైస్కూల్, కంపసాగర్ ఆదర్శ పాఠశాల పరీక్ష కేంద్రాల్లో 380మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరవుతారని, పరీక్ష కేంద్రాలలో ఫర్నీచర్, విద్యుత్, తాగునీటి సౌకర్యాలతో పాటు విద్యార్థిని విద్యార్థులకు వేరే ్వరు మరుగుదొడ్లు ఏర్పా ్టు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్ర కార్యాలయ గదిలో సిసి కెమెరాల ఏర్పాటుతో పాటు పరీక్షల విధుల్లో పాల్గొనే అధికారులు ఇన్విజిలేటర్లకు అవసరమైన శిక్షణ ఇచ్చామని, జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వారు పరీక్ష కేంద్రంలో సెల్‌ఫోన్లు నిషేధించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్‌లో అమలులో ఉంటుందని, విద్యార్థుల సౌకర్యార్థం కొరకు వైద్య సిబ ్బంది అందుబాటులో ఉంటారన్నారు. పరీక్షల్లో పాల్గొనే విద్యార్థులు ఎలాంటి భయందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కౌన్ ్సిలింగ్ ఇవా ్వలన్నారు.

# నేడు టిడిపి ఆవిర్భావ దినోత్సవం

**పటేల్, పట్వారీ వ్యవస్థను నిర్మూలించిన ఘనత**

**స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి**

చిట్యాల రూరల్, మార్చి 28 ప్రభాతవార్త

నేడు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని హైద్రాబాద్‌లో మార్చి 29వ తేదీ, 1982లో నందమూరి తారకరామారావు పార్టీని స్థాపించారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో ఆయన చైతన్యరథంపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంతా తిరిగి ప్రజలను తమ వైపు తిప్పుకున్నారు. తెలుగు జాతి కీర్తిపతాకాన్ని, తెలుగు వాడి ఆత్మగౌరవాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిలిపారు. తెలుగుదేశం పిలుస్తోందిరా కదలిరా అంటూ విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారకరామారావు పిలుపుతో 1982 మార్చి 29 తేదీన తెలుగుదేశం పార్టీ పురుడు పోసుకుంది. పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే 1983 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన ఘనతను సాధించాడు. ఎన్నో చారిత్రక ఘట్టాలకు, సవాళ్లు, సంక్షోభాలకు కేంద్ర బిందువుగా నిలిచింది తెలుగుదేశం పార్టీ. వందేళ్లకు పైగా చరిత్ర ఉన్న కాంగ్రెస్‌ను ఖంగు తినిపిస్తూ అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రజాభిమానాన్ని చూరగొంది. ఆ పార్టీతోనే ప్రజల్లో నాడు రాజకీయ చైతన్యం పెరిగింది. ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ అనేక సంస్కరణలు తీసుకువచ్చి ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. విద్య, వైద్యం, సాంకేతికతను పెద్దపీట వేస్తూ పరిపాలన సాగింది. పటేల్, పట్వారీ వ్యవస్థను నిర్మూలించి మాండలిక వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకు ప్రభుత్వ పాలనను అందించారు. ఈ వ్యవస్థ ద్వారా బడుగు బలహీన వర్గాలకు పారదర్శకమైన పరిపాలనను అందించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు, మహిళలకు ప్రత్యేకంగా రిజర్వేషన్లు కల్పించి ఆదర్శంగా నిలిచారు. ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి మహిళా సాధికారతకు కృషి చేశారు. స్వయం ఉపాధి, డ్వాక్రా సంఘాలను నెలకొల్పి సామాజికంగా, ఆర్థికంగా మహిళలు అభివృద్ధి సాధించేందుకు తోడ్పాటు అందించారు. ఉమ్మడి ఆం ధ్రప్రదేశ్‌లో విద్యాభివృద్ధికి విశేష కృషి జరిపారు. ఏకీకృత విద్యా విధానం ద్వారా ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలను ఏర్పాటు చేసిన ఘనత టిడిపి ప్రభుత్వానిదే. 11 డిఎస్సీలను నిర్వహించి 70 వేల మంది ఉపాధ్యాయుల నియామకాలను చేపట్టింది. గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనకు విశేష ప్రాధాన్యతనిచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. పాఠశాలల భవనాలు, పశు వైద్యశాలలు, సిమెంట్ రోడ్లు, మురికి కాలువలు, వాటర్ ట్యాంకుల నిర్మాణాలు చేపట్టారు. అర్హులందరికీ రేషన్ కార్డులు అందించారు. రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం దేశానికే ఆదర్శంగా నిలిచింది. తెలంగాణను సస్యశ్యామలం చేసేందుకు ఎస్ఎల్‌బిసి, జూరాల, దేవాదుల, మాధవరెడ్డి ప్రాజెక్టు, కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయల్ సాగర్ ఇలా అనేక ప్రాజెక్టుల ద్వారా 18 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించారు. హైద్రాబాద్ నగరాన్ని అభివృద్ధి చేసిన ఘనత కూడా టీడీపీదే. హైటెక్ సిటీ, సైబరాబాద్ నిర్మాణం ద్వారా ఐటీ రంగం అభివృద్ధికి పెద్దపీట వేసింది. లక్షలది మంది యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు కృషి చేసింది. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం, ఓఆర్ఆర్, గచ్చిబౌలి జీఎంసి బాలయోగి స్టేడియంతో పాటు అనేక ఉన్నత స్థాయి సంస్థలను నెలకొల్పి హైద్రాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దడంలో కృషి సలిపారు. తెలంగాణలో అడుగడుగునా ఎన్‌టిఆర్, చంద్రబాబు హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, కట్టడాలే దర్శనమిస్తాయి. నిమ్స్, నీలోఫర్, ఉస్మానియా ఆసుపత్రుల అభివృద్ధికి కృషి చేశారు. గాంధీ ఆసుపత్రిని 1200 పడుకల ఆసుపత్రిగా అభివృద్ధి చేశారు. కరోనా కష్టకాలంలో లక్షలాది మంది రోగుల ప్రాణాలను గాంధీ ఆసుపత్రి కాపాడిందనేది తెలంగాణ ప్రజలు మరువలేరు. ఎన్‌టిఆర్ ట్రస్టు ద్వారా టిడిపి అనేక సామాజిక సేవా కార్యక్రమాలను గత 25 ఏళ్లుగా ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా అందిస్తుంది. కార్యకర్తలకు అండగా ఉండే కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ అమలు చేస్తుంది. ప్రతి క్రియాశీలక కార్యకర్తకు రూ. 2 లక్షల ప్రమాద భీమా భరోసా కల్పించారు. ఇప్పటి వరకు ప్రమాదాలకు గురైన 4844 మంది కార్యకర్తల కుటుంబాలకు రూ. 96.88 కోట్లు భీమా పరిహారం అందించారు. ఇంతటి ఘనకీర్తి గల తెలుగుదేశం పార్టీకి అభిమానులు మెండుగా ఉన్నా నేడు తెలంగాణ రాష్ట్రంలో ఆదరణ కరువైంది. మారిన రాజకీయ సమీకరణాలతో ఆ పార్టీ వైపు చూసే వారే కరువయ్యారు.

**మిర్యాల ప్రకాష్, సీనియర్ జర్నలిస్టు**